ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-00
నెలకు	రు. 2-85	రు. 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

110209

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం 12 నెలలు	"	3-00
కంపెనీలు షేరు కొరకు నోటీసులు	"	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-00

సంపుటి: 2 సంచిక: 39 ★ సికిందరాబాద్, 11-11-1961 శనివారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

అంతర్జాతీయరంగంలో బాధ్యతలనిర్వహణకు ఇండియా సంసిద్ధం

అయితే ఇతరుల వ్యవహారాల్లో జోక్యంచేసుకోబోమని ప్రధాని నెహ్రూ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 10

క్షోభాదీ ప్రజలఆర్థికాభివృద్ధి సాధనయే భారత దేశ ప్రధానలక్ష్యం అనీ అంతేకాని అనవసరంగా ఇతరుల సమస్యలతో ప్రమేయం పెట్టుకోవడం భారతదేశం అభిమతం ఎన్నటికీ కాదనీ శ్రీ నెహ్రూ వాషింగ్టన్‌నుంచి న్యూయార్కుకు పయనమవుతూ స్పష్టీకరించారు

భారతీయ కాలమానం ప్రకారం 8 గంటల 37 నిముషాలకు వాషింగ్టన్ నుంచి శ్రీ నెహ్రూ న్యూయార్కుకు పయనమయ్యారు.

శ్రీ నెహ్రూ అమెరికా రాజధాని అధికారిక పర్యటన వేటితో ముగిసింది. శ్రీ కెన్నెడీ, శ్రీ నెహ్రూలు బెర్లిన్, జర్మనీ, అణ్వస్త్ర పాలన పరీక్షలు మొదలైన అంతర్జాతీయ సమస్యలపైన చర్చలు జరిపారు.

ప్రముఖ అమెరికన్‌లు దౌత్య వర్గాల వారూ శ్రీ నెహ్రూ తమ విడ్కోలు చెప్పారు

"వాషింగ్టన్‌లో నాకు సుహృద్భావమూ ఆప్యాయత వెల్లివిరిసేలా స్వాగతం ఇచ్చారు" అని నెహ్రూ అన్నారు.

"ఇక్కడి ఈ అపూర్వ వాతావరణం నన్ను, నా బృందాన్ని ఎంతో కదిలిస్తే వేసింది. ఎంతో ఆహ్లాదకరమైన స్మృతులను మేము వెంటకొని పోతున్నాము, మీరేశం (అమెరికా) ఎంతో గొప్పది. అనేక కార్యక్రమాలు మీకున్నాయి. గొప్ప తనంతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

గొప్పలాభాలు ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పర్చడానికి కృషి చేస్తున్న దేశం మారి అనవసర విషయాలలో ఇరుక్కోకుండా అంతర్జాతీయ సమస్యలపైనే మా దృష్టినంతా కేంద్రీకరించాలని మేము వాంఛిస్తున్నాము, కాని కొన్ని కార్యక్రమాలు తప్పించుకోలేము. అందువల్ల అంతర్జాతీయ ప్రాముఖ్యత కల్గిన సమస్యల పరిష్కారం కృషిలో మేము పాల్గొన వలసి వస్తున్నది

ప్రధాని న్యూయార్క్ ఆగమనం

న్యూయార్క్, నవంబర్ 10

వాషింగ్టన్ నుంచి ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడికి వచ్చారు.

లాగార్డియా విమానాశ్రయంలో శ్రీ నెహ్రూకు శ్రీ విలియమ్ టోంప్‌కిన్స్ వారి ఆ వేళ నుంచి సమితి ప్రతినిధులు స్వాగతం ఇచ్చారు

శ్రీ కృష్ణమేనన్, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి బహదూర్ కాట్జి, తాయ్‌లాండ్ ప్రతినిధి శ్రీ పిసూట్, అర్జెంటీనా, ఇరాన్ ప్రతినిధి డాక్టర్ మెహది వహీద్‌లు శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పారు.

న్యూయార్కుకు రాగానే శ్రీ నెహ్రూకు మేయర్ వంపున కమిషనర్ ఆఫ్ కామర్స్ శ్రీ రిబార్డ్ పాబ్రిన్ స్వాగతం చెప్పారు న్యూయార్క్ నేడ్ గవర్నర్ రాక్‌ఫెల్లర్ తరపున శ్రీ బార్నెట్ స్వాగతం చెప్పారు.

అమెరికా నిర్మించిన రాకెట్ విమానం

ఎడ్వర్డ్ విమాన స్థావరం, కలిఫోర్నియా, నవంబర్ 10: అమెరికన్ వైమానిక దళంవారు నిర్మించిన "X—15" రాకెట్ విమానం గంటకు 4070 మైళ్ళ వేగాన్ని అందుకోగలదని ఈ రాకెట్ విమానాన్ని విన్న ప్రయోగాత్మకంగా నడిపించి చూశారు.

శ్రీ శాస్త్రి కలకత్తా రాక

కలకత్తా, నవంబరు 10

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆగర్తాలా, ఇంఫాల్ పర్యటనలు ముగించుకొని నేడు కలకత్తా వచ్చారు.

రాత్రి విమానంలో శ్రీ శాస్త్రి ఇక్కడి నుంచి నాగపూర్ ప్రయాణమై వెళ్ళారు.

యూనివర్శిటీ చట్టాల, జిల్లాబోర్డుల చట్టాల సవరణకు బిల్లులు

అసాధారణ గెజెట్‌లో ప్రచురణ

హైదరాబాదు, నవంబర్ 10

ఆంధ్ర విశ్వ విద్యాలయం శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉస్మానియా విశ్వ విద్యాలయం చట్టాలను సవరించాలని కోరే బిల్లునూ, జిల్లా బోర్డుల చట్టాలను (ఆంధ్ర తెలంగాణా రెండింటవీ కూడా) సవరించాలని కోరే బిల్లునూ అసాధారణ గెజెట్‌లో నేడు ప్రచురించారు

బిల్లు లక్ష్యాలను, ఉద్దేశాలను ఇలా వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కాని విశ్వ విద్యాలయాల మంజూర్ సంఘం నుంచి కాని నిధులను పుచ్చుకొనే అధికారం విశ్వ విద్యాలయాలకు ఇవ్వాలని విశ్వ విద్యాలయాల చట్టాల సవరణ బిల్లు కోరుతున్నది.

హైస్కూళ్ళ విద్యాశాఖ కార్యదర్శి నిర్మాణార్థం నిధి మీద ఖర్చులను ఇవ్వ మని యూనివర్శిటీ గ్రాంట్ల కమిషన్ విశ్వ విద్యాలయాలు అభ్యర్థించాయి.

అభ్యర్థనలు యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్ పరిశీలనలో వున్నాయి

ఖర్చులను పుచ్చుకొనే అధికారం ఒక శాసనం ద్వారా దత్తం కాని పక్షాన విద్యా సంస్థకూ ఖర్చులను మంజూరు చేయకూడదు. (పి టి ఐ)

పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల విధానం

శ్రీ కె. డి. మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 10

కేంద్ర గనులు, చమురు కార్యమంత్రి శ్రీ కె. డి. మాలవీయ క్రింద ప్రకటన చేశారు. "పెట్రోలియం ఉత్పత్తులపై మంకొన్ని సవరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్న ఒక వార్తావా దృష్టికి కొచ్చాయి. ప్రభుత్వంపై వున్న కొత్త భారాల తలభద్యస్థ్యా. పెంటోలియం ఉత్పత్తులపై పన్నుల విధింపుకు సంబంధించిన ఆర్థిక విధానాన్నంతటినీ బహుశా పూర్తిగా పరిశీలించవలసి వుంటుందేమోనన్న వాస్తవ స్థితి అభిప్రాయాలను ప్రకటించడం మీద హాగా, నేను అటి ప్రకటనేమీ చేయలేదు

ప్రమాదానికి గురైన ఎక్స్‌ప్రెస్ బొంబాయి చేరిక

బొంబాయి, నవంబరు 10

మద్రాసు, బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ విక్టోరియా టెర్మినస్ (బొంబాయి)కు ఉదయం 1 గంటా 58 నిముషాలకు వచ్చింది. రావలసిన సమయంకంటె 6 1/2 గంటలు ఆలస్యంగా చేరుకుంది గురువారం తెల్లవారు ఈ ఎక్స్‌ప్రెస్‌కు కోస్గిస్టేషన్ వద్ద చిన్న ప్రమాదం సంభవించింది. (పి. టి ఐ)

14 లక్షల ఎకరాల బంజరు పంపిణీ

శ్రీ పి. రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, నవంబరు 10

1954 నుంచి 1961 సెప్టెంబర్ వరకు భాగంవారికు రాష్ట్రంలో ప్రజలకు 14 లక్షల ఎకరాలపై పట్టాలు బంజరు భూమి పంచి పెట్టడం జరిగినదని ప్రధాని మంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడు వివరించారు లో అన్నారు.

ఇంకా 12.50 లక్షల ఎకరాల భూమి పంచిపెట్టే అంచనాలలో ఉన్నదని ఆయన అన్నారు.

ఐ.ఆర్.డి పథకం కేటాయింపు త్వరత్వరగా సాగిపోవటానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్టు ఆయన చెప్పారు

పి టి ఐ.

కాంగోకు ఇండియా ఆయుధాలిచ్చే అవకాశం మృగ్యం

న్యూఢిల్లీ, నవంబర్ 10

ఆయుధ సహాయం కోసం అపేలా (కాంగో) ప్రభుత్వం చేసిన అభ్యర్థనను భారత ప్రభుత్వం అంగీకరించే సూచనలు లేవు

ఈ విషయంలో భారత ప్రభుత్వవైఖరి అందరికీ తెలిసేలా చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు. (పి. టి ఐ.)

కేరళ స్పీకర్ పదవికి శ్రీ కోయా రాజీనామా

లీగ్ చర్య "దురదృష్టకరమైన సంఘటన" అని వివిధ పార్టీల నాయకుల వ్యాఖ్య

త్రివేంద్రం, నవంబర్ 10

కేరళ ముస్లిం లీగ్ ఆదేశాన్ననుసరించి రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ సి. హెచ్ మహమ్మద్ కోయా నేడు రాజీనామా ఇచ్చారు.

స్పీకర్ పదవికి వ్యక్తం అభ్యర్థిగా పోటీ చేయటానికి గాను పరిగి ఐదునెలల క్రితమే ముస్లిం లీగ్‌కు రాజీనామా ఇచ్చారు. ఇప్పుడు ఆయన తిరిగి ముస్లిం లీగ్‌లో చేరి రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష పక్షులు కూర్చునే స్థానాలో కూర్చుటారు.

ఈరోజు ఉదయం వెలువడిన ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో శ్రీ కోయా రాజీనామా వార్త ప్రచురించబడింది ఈరోజు మధ్యాహ్నం శుక్రవారపు ప్రార్థన పూర్తి చేసుకొని శ్రీ కోయా తన స్వగ్రామానికి బయల్దేరి వెళ్ళారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు

ప్రస్తుత పరిస్థితి బాధ్యతంతా కాంగ్రెస్ లీగ్ చర్య "దురదృష్టకరమైన సంఘటన" అని వివిధ పార్టీల నాయకులు వ్యాఖ్య

కేరళ ముస్లిం లీగ్ ఆదేశాన్ననుసరించి రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ సి. హెచ్ మహమ్మద్ కోయా నేడు రాజీనామా ఇచ్చారు. ఇప్పుడు ఆయన తిరిగి ముస్లిం లీగ్‌లో చేరి రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష పక్షులు కూర్చునే స్థానాలో కూర్చుటారు.

ఈరోజు ఉదయం వెలువడిన ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో శ్రీ కోయా రాజీనామా వార్త ప్రచురించబడింది ఈరోజు మధ్యాహ్నం శుక్రవారపు ప్రార్థన పూర్తి చేసుకొని శ్రీ కోయా తన స్వగ్రామానికి బయల్దేరి వెళ్ళారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు

ప్రస్తుత పరిస్థితి బాధ్యతంతా కాంగ్రెస్ దేనని శ్రీ కోయా ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక సమతుల్యత ఐక్య సంఘటన కొనసాగేలా చూడాలనే ముస్లిం లీగ్ కోరికను లేకుండా కృషి సాగించి ఆయన అన్నారు

ముస్లిం లీగ్ నడుపుతున్న పీతాంబర్ మంత్రిమండలం జూన్ 9 న తేదీన శ్రీ కోయా పీఠికి గాన్నుకైనాడు ఆయన జూన్‌లో కొద్ది రోజులగాటు జరిగిన రాష్ట్ర శాసన సభ సమావేశానికి అధ్యక్షత వహించారు శాసన సభ కొత్త సమావేశం నవంబర్ 13 నుంచి జరుగనున్నది.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం పరిశీలన

రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నవంబర్ 21 న తేదీనాడు సమావేశమై ఈ పరిస్థితిని పరిశీలిస్తుంది నవంబరు 12న ఎన్నికలలో జరగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం కూడా సమావేశం జరుపుతున్నది.

ధానుపిళ్లై వ్యాఖ్య

స్పీకర్ పదవికి శ్రీ కోయా రాజీనామా. కాంగ్రెస్ పి ఎస్. పి లో తిగతెంపులు చేసుకోవాలని ముస్లింలీగ్ గ్రహిస్తున్న విషయంపై వ్యాఖ్యానిస్తూ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళై ఎగ్జిక్యూటివ్ పార్టీ సభ్యుడు కార్యదర్శి శ్రీ ఎ. శ్రీధరన్, కమ్యూనిస్టు వ్యతిరేక కోయ్యమూనికి నాయకత్వం వహించిన శ్రీ మన్నాడి నిద్దనాభన్ దురదృష్ట కరమైన సంఘటన" అని వర్ణించాయి "

పేజీలు లిగిన ఒక ప్రశ్నకు సమా

(మిగతా 3వ పేజీలో)

గణతంత్ర పరిషత్ స్వతంత్ర పార్టీలో చేరే సూచన

సుందరగడ్ నవంబర్ 10

ఒరిస్సా విగణతంత్ర పరిషత్ స్వతంత్ర పార్టీ సమావేశం రేపు ఇక్కడ ప్రారంభమవుతుంది. ఈ సమావేశంలోగణతంత్ర పరిషత్ స్వతంత్ర పార్టీలో చేరటానికి నిర్ణయించే సూచనలున్నాయి.

రేడియో ధార్మికధూళి నుంచి రక్షణకు సూచన

పారిస్ నవంబరు 10

రేడియోధార్మిక కణాలనే ప్రమాదం నుంచి తప్పించుకోవటానికి ఇక్కడ నుంచి ఇతర తరిగి వెళ్లిన తర్వాత ముఖము, చేతులు అన్నిటినీ శుభ్రం చేసుకోవాలని డచ్ కొరియా ప్రజలకు హెచ్చరిక చేయండి. ది.

—ఎ ఎఫ్ పి.

జోమో కెన్యాటాపై కోడిగుడ్డు ప్రయోగం

లండన్ పౌరునికి జరిమానా

లండన్ నవంబర్ 10

కెన్యా ఆఫ్రికా జాతీయ నాయకుడు జోమో కెన్యాటా పై విన్న ఒక కోడిగుడ్డు విసిరిన సామ్రాజ్య అభిమానుల లీగ్‌కి పట్టుబడి దొరికిపోయాడు అతనికి అనే అరవై ఒక లండన్ పౌరుడు కోర్టు నేడు బిడ్డ్‌స్టర్లింగ్ పౌండ్ జరిమానా విధించినట్టు అయింది

కామన్వెల్త్ పెన్ యూనియన్ ప్రతినిధివర్గం మంత్రులను ప్రయాణం

నగరంలో తమ విధ్యుక్త కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని కామన్వెల్త్ యూనియన్ ప్రతి నిధివర్గం నేడు ఇక్కడి నుంచి సన్ డ్ రైలులో మద్రాసు బయలుదేరి వెళ్ళారు. (పి. టి. ఐ.)

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, నవంబర్ 10

ప్రారంభధర	34.26
ముగింపుధర	34.[illegible]

ఆయుధ సహాయానికై కాంగో కేంద్రప్రభుత్వం విజ్ఞప్తి

ఆఫ్రికారాజ్యాల నాయకులతో చర్చలకు సంచార రాయబారి ప్రయాణం

లియోపాల్డ్‌విల్, నవంబరు 10

వివిధ ఆఫ్రికా దేశాలనుంచి సైనిక సహాయం కోరటానికిగాను కాంగో సంచార రాయబారి థామస్ కాన్‌జా ఆ దేశాలలో పర్యటించటానికి నేడు ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళారు.

తటస్థ మిత్రరాజ్యాలనుంచి సైనిక సహాయం కోరటానికి కొద్ది రోజులముందు నిర్ణయం గైకొన్న ప్రధానిలాదౌలా ఇప్పుడు ఈయనను వివిధ దేశాలకు పంపారు ఇటీవల భారత దేశాన్ని సందర్శించిన కాన్‌జా ట్యునీషియా, మనా, మొరాకో, గినీ, మరికొన్ని ఇతర ఆఫ్రికా దేశాలను సందర్శిస్తారు.

భారత దేశాన్ని యుగోస్లేవియాను ఆయుధ సహాయం అందించే వలసిందిగా భారత యుగోస్లేవియా దేశాలను కూడా కాంగో అయుధ సహాయం కోరినది

ప్రచ్ఛన్నయుద్ధాన్ని నిర్మూలించడానికి కాంగోకు ఎట్టిఆయుధ సహాయం చేసందుకు ఐక్యరాజ్యసమితి నిషేధించింది. కాని కటాంగా అధ్యక్షుడు షోంబే తనకు కావలసిన ఆయుధాలను సత్యమరాజ్యాల నుంచి తెచ్చుకొంటున్నాడు. తన్నుతిరిగా కాంగోంబే కటాంగా సైనికశక్తిలో అధిగమించింది

సమితిచర్యలకు కటుబడివున్న భారత దేశం ఎనిధంగా అదొలాలు సహాయాన్ని అందజేస్తుంది అని ఇక్కడి పరిశీలకులు అనుమానిస్తున్నారు కాకపోతే యుగోస్లేవియా మాత్రం సైనిక తదితర సహాయాన్ని కూడా చేయవచ్చని భావిస్తున్నారు.

కటాంగాను అణచడానికి సమితి విరాకరించిన అనంతరం గత జూలైలో స్టాటిస్ ఉ ముంబా పై దేశాలవారి సహాయాన్ని అర్థించిన పరిస్థితే నేడు తిరిగి కాంగోలో ఏర్పడింది

గత సెప్టెంబరు మాసంలో కటాంగాను అణచడానికి సమితి తన దళాలకి అనుజ్ఞ ఇచ్చినప్పటికీ సైనికారికారం సంఘాలను పెడచెవిపెట్టి సమితి అధికారులు దానిని విచ్ఛిన్నం చేశారు. సమితి గొరవానికి కళంకం తెచ్చే విధంగా సమితి అధికారులు తమ ఇచ్ఛవచ్చినట్లు పోరాటాన్ని సాగించారు

కటాంగాపై కాంగో కేంద్ర ప్రభుత్వం దాడి జరిపినప్పుడు సమితి తన వాగ్దానాన్ని అనుసరించి కాంగో సైనికులకు సమితి తన సైనికానికి దళ రక్షణ కల్పించడంలో విఫలమైంది వీ. ఈ విషయంలో ఎక్కడిమాట అక్కడ చెప్పి సమితి నాటు మా దిండి వి అ దొలా సిందించారు సమితి చాగాసుపిర కాంగో సైనికులపై బాంబుల వర్షం కురిపిస్తున్న కటాంగా సైనికానికి సహాయాన్ని సమితి పిలిచిందని లేకపోయిందని ఏదేశ కార్యవతి పదులతో మాట్లాడుతూ అన్నాడు.

లులువా బర్గ్‌లో అత్యాచారాలు

ఇటువా బర్గ్‌లో సహోదరీయులపై అత్యాచారాలు జరిపిన కాంగో సైనికులు తీవ్రంగా శిక్షిస్తాయని అదొలా తెలిపారు. ఇటువా బర్గ్ సంఘటనలలో సమితి అశక్తత, జ్ఞ బెల్జియం విదేశాంగ మంత్రి తన నిరసన తెలిపారు.

ఇటువాబర్గ్‌లో ఇటీలం యూరోపియన సహోదరులపై కాంగో సైనికులు అత్యాచారాలు జరిపారని, ఎంతో మంది సహోదరీ కారులను కొట్టారని, వందల కొలది బెల్జియన్ వనితలను వెంట కొట్టారని తెలుస్తుంది.

పశ్చిమబెర్లిన్ ప్రతిపత్తి నిర్ణయానికి రష్యా చతుస్సూత్ర పథకం

మాస్కో నవంబర్ 10

తూర్పు జర్మనీతో తాను శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొనక ముందే పశ్చిమ బెర్లిన్ ప్రతిపత్తి నిర్ణాయిక సమస్యను పరిష్కరించాలని కోరుతూ రష్యా చతుస్సూత్ర ప్రణాళికను ప్రతిపాదించింది.

ఈ చతుస్సూత్ర ప్రణాళిక పశ్చిమ రాష్ట్రాలకు అందినదని అమెరికా వర్గాలవారు తెలియ జేశారు

రష్యావిదేశాంగ మాత్రు పచ్చిందనడానికి ఇది తార్కాణ అని వారు వ్యాఖ్యానించారు. తూర్పు జర్మనీతో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొని అప్పుడు పశ్చిమ బెర్లిన్ సమస్యను పరిష్కరించడమే రష్యా ఇతరులకు అనిపరిస్తూ వచ్చిన విధానం.

రష్యా ప్రతిపాదనలోని చతుస్సూత్రాలు ఇవి.

1. బెర్లిన్ పౌరుల స్వేచ్ఛకూ పశ్చిమ దేశాలలో వార్తా ప్రసార సౌకర్యాలకూ హామీలు ఇచ్చే విధంగా ఒక ఒప్పందాన్ని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, రష్యాలు కుదుర్చుకోవడం

2. తూర్పుజర్మనీ రష్యాలు ప్రత్యేకంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం. ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ బెర్లిన్ కొత్త ప్రతిపత్తి తూర్పు జర్మనీ గుర్తించి గౌరవించి వలసి వుంటుంది

3. ఈ ఒప్పందాన్ని పశ్చిమ రాష్ట్రాలు అంగీకరించాలి. తూర్పు జర్మనీ సర్వసత్తాక ప్రతిపత్తిని పశ్చిమ దేశాలు గౌరవించాలి.

4. తూర్పు జర్మనీతో శాంతి ఒప్పందం జరిగిన తరువాత కుదుర్చుకోవాలి

ఈ ప్రతిపాదనలను పశ్చిమ రాష్ట్రాలకు అందజేయడం జరిగింది అయితే ఈ చతుస్సూత్ర ప్రణాళికను పశ్చిమ రాష్ట్రాలకు ఎలా ఎప్పుడు ఏ పద్ధతులలో రష్యా అందజేసింది మాస్కోలో ఎవరూ తెలియ చెప్పలేదు. రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ రష్యాలోని పశ్చిమ జర్మనీ రాయబారి డాక్టరు హన్స్ కాల్టను కలుసుకొన్నప్పుడు రష్యా విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో తూర్పు జర్మనీ విదేశాంగమంత్రి శ్రీ లోథార్ బోల్జ్‌ను కలుసుకున్నారు.

రణక్వెడార్ నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకారం

క్విటో (ఈక్వెడార్) నవంబరు 10

ఈక్వెడార్ నూతనాధ్యక్షుడు కార్లోస్ జూలియో అరోసెమెనా ఇన్నో పిన్ను నూతన అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశారు

అమ్మకంపన్ను సవరణల పై చర్చకు అధికారుల, వర్తక ప్రతినిధుల సమావేశం

త్వరలో ఏర్పాటు చేయదలచినట్లు స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, నవంబరు 10

అమ్మకాలపన్ను చట్టం సవరణ మూలాన వర్తకులకు కలుగుతున్నయనే యిబ్బందులను గురించి చర్చించేందుకు త్వరలోనే వర్తకప్రతినిధులు ఆర్థికమంత్రి, ఆర్థికశాఖ అధికారులనంయు కలసి సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయ సంకల్పించినట్లు స్పీకర్ కాశేశ్వరరావు గారు ప్రకటించారు.

విజయవాడ నాజీజ్యసుందరివారు గత కాత్రి మీడ్యాలు గమనించిన పరిస్థితి మీద మాట్లాడుతూ యీ విషయం లో వర్తకులయిన తనకు సానుభూతి వున్నదంటూ త్వరలో తాము చేర్పాటు చేయనున్న ఆ సమావేశంలో వర్తకులతరపున నాదంతదలచినట్లు గూడా శ్రీ కాశేశ్వరరావు ప్రకటించారు

క్రిష్ణాజిల్లాలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు కలసి సమీక్షించదలచిన మెమోరాండం పత్రం తనకు అందినతోడనే యీ సమావేశానికి తేదీ నిర్ణయించదలచినట్లుగూడా వారు వెల్లడించారు.

శాసనాలు చేయటంలో తొందరపాటు దూరంటమే తప్ప ఆదాయనష్టాలకిల్ల కలిగే కష్టనుభవాలను గురించి ఆలోచించడం లేదని శ్రీ మద్రి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు

అమ్మకంపన్ను ఎగవేత సంబంధమల్లో అరెస్టు పాతబకాయిలను గూడా ఇయటకు లాగి, పన్నువసూలు చేసేందుకు అధికారులయిన్నే సమర్థిస్తున్న శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు తీవ్రవిమర్శ ప్రకటించారు ఆయన యీ సమావేశాలు 1957 జూన్ 16 తేదీనుంచి అమలులోకి వచ్చేట్లు శాసించటం మరీ దారుణమని విమర్శించారు

వర్తకుల అధికారులు స్వాదీనపరచుకున్న సరుకు విషయంలో అధికారుల పుస్తకాలపై అపీలు చెయ్యకొనే అవకాశం లేకుండా 11 వ సెక్షన్‌ను సవరించడాన్ని వారు నిశితంగా విమర్శించారు.

టాగూర్ శతజయంత్యుత్సవాలు

రెండవసుట్టానికి నేడే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ నవంబరు 10

టాగూర్ శత జయంతి ఉత్సవాలలో రెండవసుట్టాన్ని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడు ఇక్కడ ప్రారంభిస్తారు.

దివ్యకళ, సంగీతం, నాట్యాలతోబాటు జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య విశేషం అంతర్జాతీయ సాహిత్య సమావేశం. ఈ సమావేశంలో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. (పి. టి. ఐ)

కొలంబో నవంబర్ 10

సింహళంలో సుమారు 500 మంది బస్సు డ్రైవర్లు కండక్టర్లు నేడు సమ్మె చేశారు.

పంచాంగం

శనివారం 11-11-1961

శ్రీ క్లవ సంవత్సర కార్తీక శుద్ధ తదియ నగల 1-10 వరకు, జ్యేష్ఠ ఉదయం 10-47 వరకు, వర్జ్యం సాయంత్రం 6-33 మొదలు 8-6 వరకూ చవితి తిథి

వ్యాపారస్తులకు :— పెండి బంగారాలు తేజి ఎత్తి మాలు తేజి, మానె దినుసులు విలకడి పొగాకు మిర్చి చురుకుదల ధాన్యాలు, ఆవనూలు తేజి.

రైతులకు :— పశువులు కొనుటకు బావులు త్రవ్వుటకు గట్లు వరచేయుటకు, కూరలు కోయుటకు, మాతన పనులు ప్రారంభించుటకు మంచిది.

మంచి చెడ్డలు :— ప్రయాణాలకు శుభ కార్య సర్దుబాటులకు లాయర్ల సలహాలు పొందుటకు, ఇరు మిత్రులను కలుసుకొనుటకు, మాతన విషయము గ్రహించుటకు డబ్బు లావాదేవీలకు అధికారుల సహాయం పొందుటకు, మాతన పరిచయాలకూ మంచిది

అదృష్ట సంఖ్యలు :— 2-6-9

ఆంధ్రభూమి

శనివారం నవంబరు 11, 1961

కేరళ రాజకీయాలలో కొత్త మలుపు

కేరళలో మిశ్రమ మంత్రి వర్గపు రాజకీయాలు మళ్లీ కొత్త మలుపు తిరిగాయి. కాంగ్రెస్ పి. ఎస్. పి. లతో కేరళ ముస్లిమ్‌లీగ్ తెగతెంపులు చేసుకుంది. స్పీకరు పదవికి శ్రీ కోయాను రాజీనామా నిమ్మని ఆదేశించింది. ముస్లిమ్ లీగ్ సభ్యులు యికనుండీ అసెంబ్లీలో ప్రతిపక్షస్థానాలలో కూర్చుంటారట. కాని లెజిస్లేచర్ కార్యక్రమంలో మాత్రం "బాధ్యతాయుతమైన, నిర్మాణాత్మకమైన సహకారం" యివ్వగలరట

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటినుండి కేరళ రాజకీయాలు బహురూపత్తరంగా నడుస్తున్నాయి అక్కడున్నంత రాజకీయ అస్థిమితత్వం, ఇండియాలో మరే రాష్ట్రంలోనూ లేదు. రాష్ట్రాన్నిటిలోకీ చిన్నది కేరళ. దక్షిణ భారతం అట్టడుగున పడమటి కోస్తాలో, అరేబియా సముద్రాన్ని ఆనుకుని ఉంది. రాష్ట్ర విస్తీర్ణం పదిహేనువేల చదరపు మైళ్ళు మాత్రమే. 1951 అంకెల ప్రకారం జనాభా ఒక కోటి ముప్పయి అయిదులక్షల చిల్లర. జిల్లాలు తొమ్మిది.

ఆంధ్రదేశంతో పోల్చి చూద్దాం. ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం ఒక లక్ష ఆరువేల చిల్లర చదరపుమైళ్లు అనగా ఆంధ్రలో ఆరవవంతు కూడా విస్తీర్ణంలో లేదన్న మాట. 1961 అంకెల ప్రకారం మన జనాభా మూడుకోట్ల పన్నెండు లక్షల పైచిలుకు. అనగా-మన భూభాగంలో ఆరవవంతు విస్తీర్ణం ఉన్న కేరళలో మన జనాభా సంఖ్యలో యించుమించు సగం సంఖ్యగల జనాభా నివసిస్తున్నారన్నమాట. దానినిబట్టి కేరళలో ప్రతి చదరపు మైలుకీ ఉన్న జనాభాసాంద్రత అర్థం చేసుకోవచ్చు.

పై అంకెల వివరణలు శాఖా చంక్రమణం కాదు. భౌగోళిక, ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రభావం రాజకీయాలపై తప్పకుండా ఉంటుంది.

మళయాళీలు బహు చురుకైన జాతి. పరిశుభ్రతకు, నాగరికతకు. వారు పెట్టింది పేరు, ఇండియాలోని అన్ని రాష్ట్రాలకన్నా అక్కడ అక్షరాస్యుల, విద్యావంతుల శాతం ఎక్కువ పురుషులలో 50.24 శాతం. స్త్రీలలో 31.48 శాతం, విద్యావంతులు, రాజకీయ చైతన్యం కూడా చాలా ఎక్కువ అంత చిన్న కేరళ రాష్ట్రంలో సుమారు 20కి పైగా దినపత్రికలున్నాయి

విద్య, సంస్కారం. రాజకీయ చైతన్యం-అన్నీ ఉండి అక్కడ యీ నిరంతరరాజకీయ అస్థిమితత్వం ఏమిటి?- అనే ప్రశ్న సహజంగా పుడుతుంది కాని అక్కడ కొన్ని ప్రత్యేక పరిస్థితులున్నాయి అక్కడ (1) హిందువులలో అగ్రజాతికి చెందిన నాయర్ కులస్థులూ, (2) ముస్లిములూ, (3) క్యాథలిక్ మతస్థుల గురువులూ- యీ మూడు వర్గాలూ, చాలా బలవంతమైన సమాన ఉజ్జీలో ఉన్నాయి ధనం, పెట్టుబడి, పెత్తందారీతనం, వాళ్ళ గుప్పెటలో ఉన్నాయి. కాబట్టి సహజంగా వారు అభ్యుదయ నిరోధకులు. "కమ్యూనిస్టు" ప్రమాదంవల్ల యీ మూడు వర్గాలూ భుజం భుజం కలిపి నిలబడ్డాయి. అంతర్యంలో ఎవరి స్వప్రయోజనం వారిది కనక, వారి మధ్య నిజమైన ఐకమత్యం రావడం అసాధ్యం. అయినా- కేరళ రాజకీయాలను యీ మూడు వర్గాలవారే శాసిస్తున్నారు.

అటు ప్రజల్ని చూస్తే-అత్యధిక సంఖ్యాకులు కడుపేదవారు. వారి ఆర్థిక జీవన ప్రమాణం దయనీయమైనది. అంత జన సాంద్రతను భరించి పోషించడానికి కావలసిన సాగు భూమి లేదు; పరిశ్రమలు లేవు. తేయాకు ప్లాంటేషన్లు పెద్ద వ్యాపారపంట. కాని-వేల కొద్దీ ఎకరాల ప్లాంటేషన్లు అన్నీ విదేశీయుల గుత్త యాజమాన్యంలో ఉన్నాయి. ఈ విధంగా - గ్రామీణులకు జీవనోపాధి లేదు. అత్యధిక సంఖ్యలో ఉన్న విద్యావంతులకు స్వరాష్ట్రంలో ఉద్యోగాలు లేవు.

ఇన్ని కారణాలూ కలిసి కేరళ ప్రజలలో విపరీతమైన అసంతృప్తిని రెచ్చగొడుతున్నాయి. ఆ అసంతృప్తిని ఆధారంచేసుకుని, ముస్లిమ్‌లీగ్ నాయర్ సొసైటీ, క్యాథలిక్కులూ పదవీ రాజకీయాల ఎత్తు పైఎత్తులువేసుకుంటూ ప్రజాక్షేమాన్ని విస్మరిస్తున్నారు.

కాంగ్రెస్‌పార్టీ చేసిన పొరపాటు అదే : కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి అనేది ఒక "నెగిటివ్" సిద్ధాంతం. అటు తరువాత ఆ కలయికలోంచి నిర్మాణాత్మకంగా ఏదీ జనించనిదాకా కీచులాటలూ, దుష్ఫలితాలూ అనివార్యం. కేరళ ప్రజలకు, కావలసినది రాష్ట్రంలోని దుర్భరమైన ఆర్థిక పరిస్థితిని మార్చడానికి తక్షణ చర్యలు తీసుకోవడం. కాని అసలు ప్రజాసమస్యలను అర్థం చేసుకోకుండా, అస్థిమితత్వానికి మూలవేళ్లు ఎక్కడున్నాయనేది లోతుగా ఆలోచించకుండా, ఢిల్లీ పాలకవర్గం రాజకీయ తగాయిదాలకు మాసికలు వేయడానికి ప్రయత్నిస్తున్నది. ఆ దౌర్బల్యాన్ని అలుసుగా తీసుకుని కేరళ ముస్లిమ్‌లీగ్ విజృంభించడం అత్యంత సహజం. ఇకనైనా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం గుణపాఠం నేర్చుకుని, నైతిక సిద్ధాంతాలు ముఖ్యమో పదవి ముఖ్యమో నిర్ణయానికి రావడం అవసరం. ఇప్పటికే కాలాతీతమైనది.

కాశిరెడ్డిపల్లి గ్రామస్థుల ఆదర్శం

పాఠశాల నిర్మాణానికి 25 గుంటల భూమిదానం

గజ్వేల్ నవంబరు 10

పాఠశాల భవన నిర్మాణం నిమిత్తం కాశిరెడిపల్లి గ్రామస్థులు (మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకా) 25 గుంటల భూమిని దానం ఇచ్చారు. ఒక బావిని త్రవ్వడానికి కూడా కావలసిన ఏర్పాటును చేశారు. గ్రామ పంచాయితి అధ్యక్షుడు శ్రీ దాదాపాశర్మ ఈ విషయంలో ఎంతో కృషి చేశారు. ఈ గ్రామంలో మొత్తం 400 ఇళ్ళున్నాయి, వ్రజలలో అధిక సంఖ్యాకులు పెద్దాళ్లు తరగతులవారు.

గిరిజన సంక్షేమానికై ప్రత్యేక కార్పొరేషన్

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు శ్రీమతి మాసుమా బేగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 10

తెలంగాణాలోని గిరిజనుల సహాయార్థం పెట్టుబడి అభివృద్ధి కార్పొరేషన్ నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మాసుమా బేగం నేడిక్కడ ప్రకటించారు

ఈ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం వరంగల్లులో ఉంటుందని కూడా ఆమె పేర్కొన్నారు.

పిశాఖపట్టణంలో కేంద్రీకార్యాలయంతో ఆంధ్ర ప్రాంతంలో అదే విధమైన కార్పొరేషన్ నడిచేస్తున్నది.

ఈ పథకం నిమిత్తం తృతీయ ప్రణాళికలో రు.15 లక్షలు ఆంధ్ర ప్రాంతానికి, 5 లక్షల రూపాయలు తెలంగాణా ప్రాంతానికి కేటాయించడం జరిగినదని, దానిలో 1.75 లక్షలు, తెలంగాణాలో 1 25 లక్షలు పరిమాన సంవత్సరంలో ఖర్చు చేయటం జరుగుతుందని ఆమె విలేకరుల గోష్ఠిలో వివరించారు.

కాఫీ తోటల పథకంలో భాగంగా, పిశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎజెన్సీ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల ఖర్చుతో బూసార రక్షణ పథకాలను వర్తమాన సంవత్సరం అమలుకై నిర్ణయం జరిగినదని తృతీయ ప్రణాళికలో ఈ కార్యక్రమం నిమిత్తం మొత్తం రు 15 లక్షలు కేటాయించడం జరిగినదనీ, ఆమె పేర్కొన్నారు.

వర్తమాన సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలకు హాజరయే గిరిజన బాలలకు మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాలు, ఎలకలు అందచేయటం, ఆశ్రమ పాఠశాలలను పారంభించడం, బోరుబావులను నిర్మించడం ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధ్యాయులకు నివాస గృహాల నిర్మాణం మొదలైన కార్యక్రమాలను 6 76 లక్షల రూపాయల వ్యయంతో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

వర్తమాన సంవత్సరంలో 3.17 లక్షల రూపాయల ఖర్చులో ఏజెన్సీ ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధి పథకాలు అమలు జరుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ద్వితీయ ప్రణాళికలో 15.63 లక్షల రూపాయల ఖర్చుతో తెలంగాణాలోని ఆదిలాబాద్, బేలా, పాకాలీ, ఎల్లెందులలోను తదితరం ఆంధ్ర ప్రాంతాలలో ప్రారంభించిన పథకాల ప్రగతిని ఆమె వివరించారు.

వాషింగన్, నవంబరు 9

అణ్వస్త్ర పరీక్షలను రష్యా పునః ప్రారంభించడం దారుణమైన ప్రమాదకరమైన అంశంగానే తాను భావిస్తున్నానని రష్యాతీసుకున్న పై చర్యలపైన యుద్ధభీతి వివరిల్లిందని భారతప్రధాని శ్రీ నెహ్రూ, నేషనల్ ప్రెస్ క్లబ్ దినపత్రికలో సంస్కరించగా ప్రవచిస్తూ అన్నారు.

అటవీ సహకార సంఘాల స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 10

గిరిజనులను దోపిడీ చేస్తున్న కంట్రాక్టరులను తొలగించే నిమిత్తం, అటవీసహకార సంఘాలు, పిక్రియల వినియోగదారుల సహకార సంఘాల స్థాపనకై ఒక పథకాన్ని అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినట్లు రాష్ట్ర సామాజిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసుమా బేగం విస్మరించిన విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

మహారాష్ట్ర, గుజరాతి రాష్ట్రాలలో సంతృప్తికరంగా అమలు జరుగుతున్న పథకాల నమూనాపై యీ రాష్ట్రపథకాన్ని రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు ఈ పథకం నిమిత్తం కేంద్రమంత్రి 14 5 లక్షల రూపాయలు లభిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వం మరో 3-35 లక్షల రూపాయలు కేటాయించిందని ఆమె వివరించారు.

యీ నాడులను ఆటవీ కంట్రాక్టర్లు దోపిడికి గురి చేస్తున్న శ్రీహరికోటలో ప్రథమగా ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు దీనికై 1.35 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆమె పేర్కొన్నారు 1962-63 లో అటువంటి సహకార సంఘాల ఏర్పాటుకై 3-35 లక్షల రూపాయలను ఖర్చుచేయటం జరుగుతుందని ఆమె అన్నారు. 1962-63 ఆంధ్ర ప్రదేశలో ఒకటి తెలంగాణాలో మరొకటి రెండు అటవీ సహకార సంఘాలను 3.35 లక్షల రూపాయల ఖర్చుతో నెలకొల్పటం జరుగుతుందని ఆమె వివరించారు.

మెదక్ సాంస్కృతిక సంఘం స్థాపన

మెదక్, నవంబరు 10

పురప్రముఖులు నవంబరు 5న సమావేశమై మెదక్ సాంస్కృతిక సంఘాన్ని ఏర్పరచారు.

శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి(అడ్వకేట్)ని అధ్యక్షుడిగానూ, శ్రీ ఎస్. గుండేరావు (అడ్వకేట్) ను ప్రధాన కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు.

(ఎ. ఎస్. ఎస్.)

రాష్ట్రరోడ్డు రవాణా కమీషనర్‌కు విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 10

రాష్ట్రరోడ్డురవాణా సంస్థ కమీషనర్ ఇక్కడికి వచ్చిన సందర్భంలో జిల్లా సిబ్బంది సంఘ సంధాతకుడు శ్రీ జి. యస్ రామశర్మ ఆయనను కలుసుకొని ప్రాంతీయ రవాణా కార్యాలయ సిబ్బందిని పెంచవలసినదని విజ్ఞప్తి చేశారు.

ఆ కార్యాలయంలో తగినంత సిబ్బంది లేనందున మోటారువాహనాలకు లైసెన్సులను మంజూరు చేయటంలో ఎక్కువ ఆలస్యం జరుగుతోందని అందువల్ల కొన్నికేసులు, యజమానులు ఇబ్బందులకు లోనవుతున్నారని ఆయన వివరించారు.

లారీలు, బస్సులలో ఎక్కువ బరువువేయటానికి బాధపడు లైసెన్సు యజమానులను శిక్షించాలి గాని లారీ డ్రైవర్లను శిక్షించటం అక్రమమనీ కూడా ఆయన కమీషనరుకు ఎఱుకపరచారు.

ప్రస్తుతం చర్లపల్లి నగరంలోనున్న ఆర్. టి. ఓ. కార్యాలయాన్ని అనువైన స్థలానికి తరలించాలని పోలీసు రోడ్డు రవాణా శాఖలకు మధ్య సత్సంబంధాలు ఏర్పడుటకుందుకు సత్వర చర్యలు తీసుకోవాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

పెదకాకాని బట్టలమిల్లు కార్మికులకు బోనస్

గుంటూరు, నవంబరు 10

పెదకాకానిలోని హేమలతా బట్టలమిల్లు కార్మికులకు బోనస్ ఇచ్చే విషయంపైన తదితర సమస్యలపైన కార్మికసంఘాలతో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పింట్ సంప్రదింపులు జరిపారు

మిల్లు లాభాలు గడిస్తున్నప్పుడు మంచి ఆరు నెలల బోనస్ ఇవ్వవలసిందిగా కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ టి. రంగారెడ్డి కోరారు

రోడ్ల నిర్మాణం మరమ్మతులు, విస్తరణ వ్యయం

నగరపాలక సంఘ స్థాయి సంఘ మంజూరు

హైదరాబాద్, నవంబరు 10

రోడ్ల నిర్మాణ, మరమ్మత్తులు, కొన్ని రోడ్లను విస్తరించటం రోడ్లుగా మార్చడం వీటికయే ఖర్చులను నగరపాలక సంఘ స్థాయి సంఘం మంజూరు చేసింది

బాదరీఘాట్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి అజంపూరా వార్డు వరకూ సిమెంటు కాంక్రీటు రోడు వేయడం జియాగుడా నీ ఏ. రోడ్డును విస్తరించడం, ప్రాముఖ్య రోడ్డునూ సి. సి. రోడ్లనూ కలుపుతూ రోడ్డు వేయడం త్వరలోనే ప్రారంభమవుతాయి సీతారాం బాంబ్లిలో కొత్తగా నిర్మించిన గదులలో బుర్కీలు, బల్లలు, తదితర పరికరాలను అమర్చేందుకుగాను 5 064 లక్షల స్థానూ సంఘం మంజూరు చేసింది అయితే ఈ మంజూరును కార్పొరేషన్ ఆమోదించవలసి వున్నది (ఎ ఎస్. ఎస్)

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం

కార్యవర్గం అత్యవసర సమావేశం

హైదరాబాదు నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కార్యవర్గి అత్యవసర సమావేశం ఇక్కడ నవంబర్ 16 న జరుగుతుంది శ్రీ జి. లచ్చన్న సమావేశానికి అధ్యక్షత వహిస్తారు ఇటీవలనే ఆంధ్రవడేశ్ ప్రభుత్వం జారీ చేసిన కమ్యూనల్ జి వోపైన చర్చలు జరుగుతాయి.

'ప్రాథమికోపాధ్యాయులను ఓచర్సు నియోజక వర్గాల ఓటర్ల జాబితాల్లో చేర్చాలి'

విజయవాడ ఉపాధ్యాయసంఘం విజ్ఞప్తి

విజయవాడ నవంబరు 10

విజయవాడ మునిసిపల్ ఉపాధ్యాయుల పర్యవేక్షణ సమావేశము శ్రీ ఎం అచ్చయ్య అధ్యక్షతన గాంధీనగరంలోని ప్రేమిలర్ అకాడెమీ హాలులో ఇటీవల జరిగింది. అకాడెమీ అధ్యక్షులు శ్రీ శంకర కృష్ణమూర్తి ఈ మధ్య విజయవాడలో జరిగిన రాష్ట్ర మునిసిపల్ టీచర్సు యూనియన్ కార్యవర్గం చేసిన నిర్ణయాలను అకాడెమీ యింతవరకు చేసిన కృషిని వివరించారు. కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎల్. శాస్త్రి సభ్యులు శ్రీ ఎం. వి. ఎల్. శాస్త్రి, శ్రీ పేట బాలయ్య ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల కోర్కెలు చాలా సమంజసమైనవనీ, వాటిని సాధించుకొనుటలో తమ సహకారమెప్పుడూ ఉండగలదని అన్నారు. నూతన జీతముల స్కేళ్ళు విషయంలోను యితర సమస్యలపై చర్చ జరిగిన మీదట సభ ఈ క్రింది ప్రధాన తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించినది.

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన స్కేళ్ళుకూడా పర్యవేక్షణల ఉపాధ్యాయులకు ఎప్పుడూ, జరుగుతూ వస్తున్న అన్యాయమే తిరిగి యివ్వబడుకూడా జరిగిందనీ, ప్రాథమిక పాఠశాలలలోని నేత, పట్టు, సంగీతము, తెలంగాణ ఉపాధ్యాయులకు పూర్వం కానీ ప్రస్తుత జీతాల సవరణలో గాని ఈ వ్రస్తావన లేనందువలనీ దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయవర్గం యొక్క నీతిని మెచ్చగు సంచలనానికి ప్రభుత్వం తన నిర్ణయాలను పునః పరిశీలన జరపాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గమునకు ప్రాథమిక పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయులకు వారి ప్రతినిధులను కూడా పంపుకొనే హక్కును కలిగిస్తూ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో చేరి పేరును నమోదు చేయాలని మరో తీర్మానంలో కోరారు

స్వల్పాదాయ గృహ నిర్మాణ పథకము క్రింద ఉపాధ్యాయులకు గృహ నిర్మాణ సహకార సంఘాన్ని స్థాపించే నిమిత్తం గృహ నిర్మాణ సహకార సంఘాన్ని స్థాపించే విషయంలో తమ ప్రాథమిక చర్యలుగైకొనే అధికారాన్ని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తికి సంక్రమింపచేస్తూ తీర్మానం చేశారు

మునిసిపల్ ఉద్యోగస్తులకు విద్యాసంవత్సరపు సరవమై ధరలకు మార్కెట్టులో లభ్యమయ్యే ధరలకు ఎటుక దరల దిపోలను నెలకొల్పవలసినదిగా విజయవాడ పురపాలక సంఘమునకు విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేశారు

ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరకృష్ణమూర్తి అభినందనలతో సభ ముగిసింది.

హిందీ ప్రచార సభ పరీక్షలలో పాల్గొన్న అభ్యర్థుల సంఖ్య

హైదరాబాద్, నవంబరు 9

హిందీ ప్రచార సభ ఇంతవరకు నిర్వహించిన విధ పరీక్షలలో, మొత్తం 18 829 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ప్రవేశ పరీక్షలో పాల్గొన్న 5443 అభ్యర్థులలో 60 శాతం ప్రథమ పరీక్షలో పాల్గొన్న 4398 అభ్యర్థులలో 68 శాతం, మధ్యమ పరీక్షలో పాల్గొన్న 3643 అభ్యర్థులలో 58 శాతం, ఉత్తమ పరీక్షలో పాల్గొన్న 3746 అభ్యర్థులలో 60 శాతం, విశారద పరీక్షలో పాల్గొన్న 2190 అభ్యర్థులలో 60 శాతం, విద్వాన్ పరీక్షలో పాల్గొన్న 252 అభ్యర్థులలో 40 శాతం ఉత్తీర్ణులయినారు.

రైల్వే భద్రత కమిషనరు

న్యూఢిల్లీ, నవంబరు 10

రవాణా కమ్యూనికేషన మంత్రిత్వ శాఖలోని రైల్వేల చీఫ్ గవర్నమెంటు ఇన్స్పెక్టరు ఉద్యోగం పేరును రైల్వే భద్రత కమిషనరు ఉద్యోగం పేరుగా రైల్వే భద్రత అదనపు కమిషనరు అని, నవంబరు 1 వ తేదీ నుంచి భారత ప్రభుత్వం మార్చు చేసింది.

జనవాణి

చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం

ఆర్యా

చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి విషయములో ప్రభుత్వం ఎన్ని హామీలు యిచినా తగిన ప్రయోజనము కలుగడం లేదు మొదట సెంట్రల్ బ్యాంకులు క్యాష్ క్రెడిట్‌లు పుచ్చుకుంటే కాని సెంట్రల్ బ్యాంకులు క్యాష్ క్రెడిట్‌ల సంఘాలకు సరిగా ఇవ్వడంలేనందున సెప్టెంబర్ నుండి పెట్టుబడి అప్పు కొంతకాలము యిచ్చారు. ఆతరువాత రిజర్వుబ్యాంకు లోన్ రాష్ట్ర ప్రభుత్వ హామీపై సెంట్రల్ బ్యాంకుల ద్వారా లోన్ యివ్వబడుతున్నది. యీలోన్ స్వల్పకాల వాయిదా ఋణముక్రింద యివ్వబడుచున్నందున. ఏ సంవత్సరానికా సంవత్సరం పూర్తిగా లోన్ జమకట్టవలెనని, ఆతరువాత లోన్ రెన్యువల్ చేయబడి కొత్తలోన్ యివ్వబడునని చెప్పుచున్నారు.

పెట్టుబడిమీద తీసుకొన్న లోన్ వ్యాపారములో నిలిచిపోయి, కొంతకు కొంత నష్టము అవుతుంది దిగాని మొత్తం డబ్బు ఇవ్వేయ్యడము ప్రతిసంవత్సరం చెల్లించవలెనంటేన పూలు గలవి నిలదీసే విధ్యయున్న సరుకు తక్కువదారుకు తెగనమ్మి కట్టవలసినదెత్తు మరొక విధంగా చెల్లించడం సంఘాలకు సాధ్యం కాదు యీవిషయాన్ని హైదరాబాదులో జరిగిన రిజర్వుబ్యాంకు చేనేత సహకార సంఘాల సెమినారులో ప్రస్తావించడమైనది. జర్యుబ్యాంకు లోన్ను, క్యాష్‌క్రెడిట్‌గా మార్చ లనినదని (నగదువంతన) తీర్మానము గావించబడినది రిజర్వు బ్యాంకు కూడా యీ తీర్మానము అంగీకరించినది కాని ఇప్పటి వరకు కొన్ని సెంట్రల్ బ్యాంకులు యీలోన్‌ను క్యాష్ క్రెడిట్ క్రింద మార్చలేదు.

ప్రస్తుతము చేనేత సహకార సంఘాలు మాంద్యకాల మగుటంవలన చేనేత వస్త్రాలు విలక్షణంగా మజారీలకుకూడా దక్కుటలేక గిడ్డంగులలోనుకూడా వున్నాయి. యిలాంటి పరిస్థితులలో సంఘాలకు కాంట్రాక్ట్ అయిన రిబేటు మొత్తం కొన్ని సెంట్రల్ బ్యాంకులు లోన్ క్రింద జమకట్టుకోవడంవల్ల సంఘాలు కొన్ని మోటు పైకు ఏమీ యివ్వకుండా, విలవిలలాడుతున్నాయి. మమ్మట్టుకున్ను, మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి సంఘాలకు యివ్వవలసినది సెంట్రల్ బ్యాంకు లోన్‌ను క్యాష్ క్రెడిట్‌గా మార్చవలసినదిగానూ డైరక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్‌వారు ఆప్రకారము కొన్ని సంఘాలకు ఒక జీవోను అందజేస్తూ చేనేత నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య శ్రీ అర్కాల కోటయ్య శ్రీ దామర్ల రమాకాంతరావుగార్లద్వారా అధికారులను కలుసుకొన్నత్వంలో పైవిధముగా పుత్తర్వులు యివ్వించవలసినదని, విన్నవించియున్నాము. అధికారులు స్వీకరించి పుత్తర్వులు వంపిస్తామని చెప్పినప్పటికి యింతవరకు సెంట్రల్ బ్యాంకులుగాని, డిప్యూటీ రిజిస్ట్రార్లుగాని.

పశ్చిమగోదావరి జిల్లాలో స్వతంత్రపార్టీ అభ్యర్థులు

తాడేపల్లిగూడెం, నవంబరు 10

పశ్చిమగోదావరి జిల్లా స్వతంత్రపార్టీ గత శనివారం నాడు కొవ్వూరు సమావేశమై ఆయా నియోజక వర్గములకు క్రింది వారిని అభ్యర్థులుగా రాష్ట్ర స్వతంత్రపార్టీకి సిఫార్సు చేశారు.

శ్రీయుతులు పోలిశెట్టి వేంకట మల్లారావు (నర్సాపురం) మత్తే నరసింహమూర్తి (అచంట రిజర్వుడు), కల్లి రాజారావు (తాడేపల్లిగూడెం) సుంకరవీరాస్వామి (భీమవరం), ప్రతివాది భయంకర రంగారావుగారు (పోలవరం).

పెంటపాడు నియోజక వర్గము నుండి తమ తరపున పోటీ చేయమని తాడేపల్లిగూడెం పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టర్ కొండే వేంకటరావును అడుగుచున్నట్లు వారు పోటీ చేసిన ఇండిపెండెంటుగా పోటీ చేయునని తెలియుచున్నది.

పెంటపాడు నియోజక వర్గములో పోటీ చేయ గోరినశ్రీవతి శేషయ్యను స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా నిలుపుకున్న భార్య శ్రీమతి ప్రత్తిమణి ఇండిపెండెంటుగా పోటీ చేయవలోచించు చున్నట్లు తెలియుచున్నది ఆ నియోజక వర్గమునకు శ్రీనిమ్మల సంగీయ్య కూడా స్వతంత్రపార్టీ దృష్టియందున్నట్లు తెలియుచున్నది

ప్రజాపార్టీ వారేర్పరిచిన విజయవాడ సభకు పార్టీ ప్రతినిధిగా పార్టీ అనుమతి లేకుండా శ్రీ ప్రతి శేషయ్య పాల్గొనుట స్వతంత్రపార్టీ యాక్షణకు పాలయినట్లు తెలియుచున్నది

స్వతంత్రపార్టీ దెందులూరు, ఏలూరు కొవ్వూరు నియోజక వర్గములకు బి హెచ్ శ్రీయుతులు కొమ్మారెడ్డి బాబయ్య (జిల్లా సంఘ గౌరవాధ్యక్షుడు), దిశిశెట్టి మూర్తి గారు వీర్రాజులను నర్సాపురం పార్లమెంటు సీటుకు శ్రీ మేకల రంగయ్యను అభ్యర్థులుగా నిలబెట్టి నమోదు చేసుకొంటున్నారు

కార్పొరేషన్ సమావేశం

హైదరాబాదు, నవంబరు 10

హైదరాబాదు నగరపాలక సంఘ నెలవారీ సర్వసభ్య సమావేశం నవంబరు 15 సాయంత్రం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది సమావేశానికి మేయర్ రామమూర్తియాదు అధ్యక్షత వహిస్తారు. 36 అంశాలపైన చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

విశాఖ పాడికేంద్రం కార్మికుల సమ్మె

నాలుగురోజులలో లేనా ఒప్పందం కుదరని పరిస్థితి

హైదరాబాదు, నవంబరు 10

విశాఖపట్టణంలోని ప్రభుత్వ పాడికేంద్రం కార్మికులు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఒక ఒప్పందం కుదర్చడానికి పాడికేంద్రం మేనేజింగ్ డైరెక్టరు నవంబర్ 7 వ తేదీన సమావేశమై, కార్మిక సంఘాల కార్యకర్తలను చర్చించారు.

కార్మికసంఘాలు సభ్యులు శ్రీ రమాకాంతారావు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుగా యీ నియోజక వర్గ మంది పోటీ చేయనున్న కార్మిక నాయకుడు శ్రీ రంగారెడ్డిని గెలుపించేందుకు ప్రతిఒక్కరూ కృషి కలుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగారెడ్డికూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

అఖిలభారత షియాల సమావేశం

కుల, మత సామరస్యానికి కృషిచేయాలని షియాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 9

ఇక్కడజరిగిన అఖిల భారత షియా మతస్థుల సమావేశంలో జాతిసమైక్యత జాతీయాభివృద్ధి కార్యక్రమములో తమ వార్తిపహకారాలిలిస్తాయని వివిధ కుల మతాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడానికి షియాలందరూ కృషిచేయాలని తీర్మానాలు చేశారు.

మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

గుంటూరు, నవంబరు 10

మంగళగిరి నియోజకవర్గంలోని కాంగ్రెసు ప్రాథమిక సభ్యులు కార్యకర్తల సమావేశం 7 వ తేదీన సమావేశమై, రాబోవు ఎన్నికల కార్యక్రమాలను చర్చించారు.

కానసనరసిత్తు సభ్యుడు శ్రీ రమాకాంతారావు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుగా యీ నియోజక వర్గ మంది పోటీ చేయనున్న కార్మిక నాయకుడు శ్రీ రంగారెడ్డిని గెలుపించేందుకు ప్రతిఒక్కరూ కృషి కలుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగారెడ్డికూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

బొమ్మన్ హాలులో పోలీస్ కాల్పులు

ఒకని మరణం

బళ్ళారి నవంబరు 9

ఇక్కడికి 20 మైళ్ళ దూరానగల బొమ్మన్ హాలులో గ్రామస్థులకూ, పోలీసులకూ మధ్య జరిగినసంఘర్షణలో పోలీసుల కాల్పుల వలన గా ఒక్కరు మరణించారని తెలుస్తున్నది

కావుసారా బస్టేపై దాడి పెడలిన, మోకా పోలీసు సెక్షన్ సిబ్బంది బొమ్మన్ హాలు ముగ్గురిని అరెస్టుచేయగా వారి విడుదలకై గ్రామస్థులు సుమారు వందమంది ఆయుధదారులై పోలీసు సిబ్బంది చుట్టుముట్టారనీ అంతట గత్యంతరం లేక పోలీసులు కాల్పులు జరపవలసిన పరిస్థితి ఏర్పడిందనీ ఇక్కడకు వచ్చిన సమాచారం వల్ల తెలుస్తున్నది. ఈ ఘర్షణలో సబ్ ఇన్‌స్పెక్టరతో సహా 6 గురు పోలీసులు గాయపడ్డారు.

ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు జరపడానికి ప

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి ఫిల్ములు

పి. సి. సి. కార్యవర్గ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 10

రానున్న ఎన్నికలలో ప్రచారానికి కాంగ్రెస్ అవలంబించనున్న అనేక పద్ధతులలో చిన్న ఫిల్ముల ప్రదర్శనం ఒకటి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై గైకొన్న నిర్ణయం ప్రకారం సినిమా స్లైడ్స్, కరపత్రాలు పోస్టర్లు, పోస్టర్లు మాత్రమే కాక మూడు నాలుగు నిమిషాల పాటు నడిచే ఫిల్ములను కూడా తయారుచేసి పార్టీ అభ్యర్థులకు ఉచితంగా సరఫరా చేయటం జరుగుతుంది.

వేటి సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక తెలుగు ప్రతులు మరి మూడు లక్షలు అచ్చువేస్తున్నట్లు తెలిపారు. వీటిని విస్తారంగా పంచి పెడతారు.

ప్రతి నియోజకవర్గంలో ఒక వినోద బృందాన్ని బృందం ఉండే విధంగా అనేక బృందాలకు శిక్షణ నివ్వాలని సంకల్పించినట్లు జాతీయ గీతాలు, కాంగ్రెస్ ప్రచార గీతాల గ్రామఫోన్ రికార్డులు తయారు చేయించి వాటిని బహిరంగ సభల్లో వాయించి వినిపిస్తారని శ్రీ వెంకటరావు తెల్పారు.

వచ్చే నెలలో రాయలసీమ, తెలంగాణా జిల్లాల పార్టీ కార్యకర్తలకు శిక్షణ శిబిరాలను నిర్వహించటానికి కార్యవర్గం నిర్ణయించినది. ఇటువంటి శిబిరాలు శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో ఇదివరకే నిర్వహించబడినవి. వాటిలో సుమారు 400 మంది కార్యకర్తలకు పార్టీ పాటించిన విజయాలు, పార్టీ కార్యక్రమం, ఇతర పార్టీలకు లేని ప్రత్యేకతలను గురించి తెలియజేయటం జరిగినది.

కార్యకర్తల శిబిరాలు అనంతరం పార్టీ పోలింగ్ ఏజెంట్ శిబిరాలు నిర్వహించబడతాయి. పోలింగ్ ఏజెంట్లకు ఎన్నికల పద్ధతి నిబంధనలు ఓటింగ్ వర్తనలు క్షుణ్ణంగా తెలిపేటట్లు శిక్షణ ఇవ్వబడుతుందని శ్రీ వెంకటరావు చెప్పారు.

నిధుల సేకరణకు చర్యలు

రాష్ట్రపాయిలోను, జిల్లా స్థాయిలోను పార్టీ ఎన్నికల నిధికి విరాళాల వసూలు నిమిత్తానికి వర్తకులు గైకొనవలసియున్నాయని అయన అన్నారు. పెద్దూర్ కులాలు మొదలు లక్షకు చెందిన అభ్యర్థులకు అభ్యర్థిని ఇతర అభ్యర్థులకు ఎ. ఐ. సి. సి తరఫున సాయం చేస్తుంది.

అభ్యర్థులకు డిపాజిట్లు సరఫరా చేయటమనేది సమస్యగా మారినదని శ్రీ వెంకటరావు అన్నారు. ఇటీవల ప్రభుత్వం వేలం వేసే అన్నదలచిన 29 జీపులను సరఫరా చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో పార్టీ ఒక ఏర్పాటుకు వచ్చినదని అయన అన్నారు. అంతే కాక రెండువారాలు నెలకోసారు జీపులు అద్దెకు ఇవ్వటానికి ఒక జీపు అమ్మకం దాన్ల పరంతో సంప్రదించుటకు కూడా కొనసాగిస్తున్నట్లు అయన చెప్పారు.

వేటి సమావేశానికి పి. సి. సి అధ్యక్షుడు శ్రీ వల్లంరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, కార్యవర్గం సభ్యులంతా నేటి సమావేశంలో పాల్గొన్నారు.

హైద్రాబాదుజిల్లా స్థానిక గ్రంథాలయ సంస్థ

హైదరాబాద్, నవంబర్ 10

వికారాబాదులో ఇటీవల జరిగిన సమావేశంలో హైద్రాబాదుజిల్లా స్థానిక గ్రంథాలయసంస్థ అధ్యక్షుడుగా ఇబ్రహీంపట్నం తాలూకాకు చెందిన శ్రీ బాగాతు రామారావు ఎన్నికఅయ్యారు. సానిక గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సమావేశంలో తమ నివేదిక సమర్పిస్తూ భవన నిర్మాణానికి ప్రభుత్వం 50 000 రూపాయల మొత్తాన్ని మంజూరు చేసిందనీ, వికారాబాదుపట్టణ మునిసిపాలిటీ 20,000 రూపాయలు విరాళంగా ఇచ్చిందని తెలియజేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు. గ్రంథాలయ సంస్థ నూతన అధ్యక్షుడు సముచిత రీతిని సమాధానమిచ్చారు.

అత్తిలి అగ్నిప్రమాదంలో ఒకరి మరణం

హైదరాబాద్ నవంబర్ 10

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలిలో నవంబరు 7 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 6 పూరి యిండ్లు దగ్ధమైనవి. మైపాల బంగారయ్య అనే వ్యక్తి యీ ప్రమాదంలో గాయాలు తగిలి అందువల్ల అ మరుసటి రోజు చనిపోయాడు.

పురపాలక సిబ్బంది సంఘం

హైదరాబాద్, నవంబరు 10

నగర పురపాలక సిబ్బంది సంఘాన్ని మజ్దూర్ సంఘంలో విలీనం గావించనవసరం లేదని నిశ్చయించడ.

ఇదివరకు యీ సంఘం ఎ. ఐ. టి. యు. సి కి అనుబంధంగా వుండినది.

పరకాల పురపాలక సంఘం ఎన్నికలు

హైదరాబాదు, నవంబరు 10

హైదరాబాద్ డిస్ట్రిక్టు మునిసిపాలిటీస్ చట్టం (1956) 32 వ నిబంధన ప్రకారమున్నూ, హైదరాబాదు డిస్ట్రిక్టు మునిసిపాలిటీస్ ఎన్నికల నిబంధనల చట్టం 66వ నిబంధన ప్రకారం వరంగల్ పురపాలక సంఘ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనట్లు వరంగల్ జిల్లా కలెక్టరు ప్రకటించారు.

శ్రీ మేనయ్య, శ్రీ కె ఇందర్ సేన్ రెడ్డి, శ్రీ కె వేణిరావు, శ్రీ గులాం పమ్మయ్య, శ్రీ మాదంశెట్టి వెంకటయ్య, శ్రీ కె. నరశింహారెడ్డి శిరికొండి కర్మయ్య వర్మ, శ్రీ కె కేశవరెడ్డి (జనరల్) శ్రీ ఆమె యేనయ్య (రిజర్వుడు) గానీకగ్రీవంగా శ్రీ గ్గురూజన్ను శ్రీ జి. ఒడ్డేలు ఎన్నికయ్యారని ప్రకటించారు. (ఎ.ఎస్..ఎస్)

సాంకేతిక పరీక్షలు

హైదరాబాదు, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణం రాష్ట్రీయబోర్డు, హైదరాబాదు వారు యీ క్రింది ప్రభుత్వ సాంకేతిక అనుబంధ పరీక్షలను యీ నెలలో నిర్వహిస్తారు. వర్షితి పరీక్షకూ, ఆ పరీక్ష ప్రారంభించబడే తేదీ ఎదురుగా ఇవ్వబడింది. పూర్తి వివరాలలో కూడిన హాల్ టికెట్ హాల్ టికెట్టుతో పాటు ఇవ్వబడుతుంది ఈ పరీక్షకో ప్రవేశార్థి దరఖాస్తు చేసినవారు తాము దరఖాస్తులను పంపిన విద్యా సంస్థల ప్రిన్సిపాల్సు నుండి తమ హాల్ టికెట్లను పొందవచ్చును.

మెకానికల్, ఎల్క్ట్రికల్, సివిల్, ఆటోమొబైల్, రేడియో ఇంజనీరింగులో ఆఖరు సంవత్సరపు డిప్లొమా పరీక్ష కొత్త నిబంధనల ప్రకారం 1961 నవంబరు 15 వ తేదీ ప్రారంభం.

మెకానికల్, ఎల్క్ట్రికల్ సివిల్, ఆటోమొబైలు ఇంజనీరింగులో ఆఖరు సంవత్సరపు డిప్లొమా పరీక్షలు తెలంగాణా పాత నిబంధనల ప్రకారం 1961 నవంబరు 15వ తేదీ ప్రారంభం.

టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగులో డిప్లొమా పరీక్ష 1961 నవంబరు 16 వ తేదీ ప్రారంభం.

మెటలర్జీ ఇంజనీరింగు డిప్లొమా పరీక్ష 1961 నవంబరు 18 వ తేదీ ప్రారంభం.

పెర్ఫ్యూమరీ డిప్లొమా పరీక్షలు (ఆంధ్రలోని పాత నిబంధనల ప్రకారం) 1961 నవంబరు 18 వ తేదీ ప్రారంభం.

సివిల్ ఇంజనీరింగులో డిప్లొమా పరీక్ష ప్రవేశానికి దరఖాస్తు చేసిన పైనేటు అభ్యర్థులు-ఓవర్సీర్ పరీక్షతో ఉత్తీర్ణులైనవారు-వారికి నంబరిచ మెమోరాండంను ఆయా పరీక్ష కేంద్రపు ప్రధాన సూపరింటెండెంటు-ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు చూపి తమ హాల్ టికెట్టును పొందవచ్చును.

ఢిల్లీ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ పెవిలియాన్స్

న్యూఢిల్లీలో నవంబరు 14 మధ్యలో ప్రారంభం కానున్న భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పెవిలియాన్ నిర్మాణ కృషి దాదాపు పూర్తి కావచ్చింది. వంద మంది పనివారు పగలు రాత్రులు అహోరాత్రులు పనిచేస్తున్నారు. 14 వ తేదీన ప్రదర్శనానికి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపే సన్నాహాలన్ని పూర్తి కావాలని సంకల్పంతో దీక్షతో పని కొనసాగుతున్నది.

భారత పారిశ్రామిక ప్రదర్శనంలో అమెరికా, రష్యా, ఇంగ్లండు, పోలెండు, యుగోస్లావియా దేశాలు కూడా పాల్గొంటున్నాయి విదేశాలే కాక వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలుకూడా పాల్గొంటున్నాయి.

ఆంధ్రప్రదేశ్ గుజరాత్‌ల "పెవిలియాన్" లు పారిశ్రామిక కళారీతులను ప్రతిబింబిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ పెవిలియాన్ "L" ఆకారంలో ఉంటుంది. దాని ప్రాంగణంలో కాకతీయుల వైభవోన్నతిని చాటే పరంపరల్లో దర్వాజా ప్రతిరూపం నెలకొల్పబడుతున్నది పెవిలియాన్ రెండు పార్శ్వాలూ కలిసేచోట అమరావతి స్తూపం నెలకొల్పబడుతున్నది. ఆంధ్ర సంస్కృతినీ వైభవాన్ని ప్రతిబింబించే రీతిలో పెవిలియాన్‌ను నిర్మిస్తున్నారు.

నవంబరు 6 వ తారీకున రాష్ట్ర ప్రభుత్వపు పరిశ్రమల శాఖ స్పెషల్ రైతెర్డరు శ్రీ పి. ఎస్. శాస్త్రి జాయింట్ డైరెక్టరు శ్రీ ఆర్. వి. రావు, గారలు పెవిలియాన్ ఏర్పాట్లను పర్యవేక్షించి, తుది మెరుగులు సూచించారు.

పెవిలియాన్ నిర్మాణ బాధ్యతను భారత సేవక్ సమాజ్ నిర్వహిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వపు వివిధ శాఖలు-వాణిజ్య, పారిశ్రామిక శాఖ, గనులు, భూగర్భ శాఖ వ్యవసాయ, అటవీ, విద్యుత్శక్తి శాఖలు, చేనేత, సమాచారశాఖ-తమ విభాగాలను పెవిలియాన్ లో నెలకొల్పుతున్నవి. ఈ సందర్శనంలో పరిశ్రమలశాఖ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక కరపత్రాన్ని వెలువరిస్తున్నది.

పుష్టికరమైన ఆహార పదార్థాలపై గోష్ఠి

హైదరాబాదు నవంబరు 10

పుష్టికరమైన ఆహార పదార్థాల పరిశోధనకు సంబంధించిన పనులను చర్చించేందుకు ప్రాంతీయ పరిశోధనాలయంలో రేపటి నుండి 8 వ తేదీవరకు ఒక సదస్సు జరుగుతుంది. పశువుల ఆహార, ఆరోగ్య సంస్థ యీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది.

ఆగ్నేయ ఆసియా, దూరప్రాచ్య దేశాల ప్రతినిధులు యీ సదస్సులో పాల్గొంటారు

శుద్ధ ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

కన్వీనర్ శ్రీ నాగేశ్వరరావు వివరణ

హైదరాబాదు నవంబర్ 10

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల శుద్ధ ఆయుర్వేద విద్యార్థులు నవంబర్ 4 నుంచి సమ్మె చేస్తున్నారు. తమ కళాశాలను ఉస్మానియా విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలగా గుర్తించాలని కోరుతున్నారు

తమ కోర్కెలు అధికారులు మన్నించనందున సమ్మె చేయాలని నిర్ణయించామని విద్యార్థుల ఆందోళన సమితి కన్వీనర్ శ్రీ కె. నాగేశ్వరరావు తెలియ జేశారు.

(పి. ఎస్. ఎస్.)

కాంగ్రెసులో కెట్లకేటాయింపులో హరిజనులపట్ల విచక్షణ

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వద్దకు రాయబారం

హైదరాబాదు, నవంబరు 10

కాంగ్రెస్ టిక్కెట్లను కేటాయించడంలో హరిజనులపట్ల చూపిన విచక్షణను గురించి హరిజనులు ఎదుర్కొంటున్న తదితర ఇబ్బందులను గురించి కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి వివేదించే నిమిత్తం హరిజనుల ప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్ళబోతున్నది.

ఈ ప్రతినిధివర్గానికి మాజీ మంత్రి శ్రీ కూర్మయ్య నాయకత్వం వహిస్తారు. ప్రతినిధివర్గంలోని తదితర సభ్యులు శ్రీ రాజేశ్వరరావు (శాసనసభ్యుడు) శ్రీ నాగప్ప (మాజీపార్లమెంటు సభ్యుడు) శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి, శ్రీ అర్జున కుమార్.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షుడుగా లక్ష్మీచంద్ ఏకగ్రీవఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 10

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షుడుగా శ్రీ లక్ష్మీచంద్ చల్లాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. 1961-62 సంవత్సరానికి ఈయన అధ్యక్షుడుగా వుంటారు. స్టాక్ ఎక్స్ఛేంజి డైరెక్టర్ల మండలి నేడు సమావేశమైంది, ఉపాధ్యక్షుడుగా శ్రీ ముకుందదాస్ మలాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

(ఎ. టి ఐ)

రాయపూరు, నవంబరు 10

బిలాసపూరు షియోనాథ్ నదిపై ఇటీవల సంభవించిన పడవప్రమాదంలో 10 మంది మరణించినట్లు తెలుస్తున్నది. వీరిలో 6 మంది స్త్రీలు కూడా వున్నారు. మరో 7 మంది పడవ వర్తియాజీకులు బాధ కూడా తెలియటంలేదు

(ఎ. టి. ఐ.)

భారత, ఆఫ్ఘనిస్తాన్‌ల నూతన వ్యాపార ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 10

భారత ఆఫ్ఘనిస్తాన్‌ల నూతన వర్తక వప్పందంపై ఈ వారాంతంలో ఇక్కడ ఉభయులూ సంతకాలు చేస్తారు.

ఈ వప్పందం గత జులైనుంచీ అమలులోకి వచ్చి 0962 సెప్టెంబరు మాసాంతం వరకూ చెల్లుతుంది.

ఈ దీనివల్ల ఆఫ్ఘనిస్తాన్ నుంచి కొద్దిగా ఎక్కువ ఎండు ఎక్కు కొనుగోలుకు అవకాశం లభిస్తుంది.

పాకిస్తాన్ గుండా భారత దేశానికి దిగుమతి అవుతున్న ఆఫ్ఘనిస్తాన్ సరుకులు లోగడ ఇరుదేశాల మధ్య పాకిస్తాన్ విధించిన పరుగతి పాకలకులకు విధేయమే

ఈ నూతన వప్పంద సంప్రదింపులలో ఈ నిబంధనకు మాత్రం చర్చకు రాలేదు ఈ రవాణా సౌకర్యాల పునరుద్ధరణకు జరగకపోతే ఇరువైపుల వర్తియా జలనష్టిలోని కారణమవుతుంది ఈ పగుమతి దిగుమతులు జరుగుతాయి.

మహిళలకు 15 శాతం స్థానాల కేటాయింపు

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి శాసన సభ్యురాండ్ర విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబర్ 10:

రాష్ట్ర శాసన సభలోని మొత్తం స్థానాలలో 15 శాతం స్థానాలు మహిళలకు కేటాయించాలని శాసన సభ్యురాండ్రు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యురాలు శ్రీమతి శాంతాబాయి ఇంటిలో శ్రీ శాసనసభ్యులు, మాజీ శాసన సభ్యులు, శ్రీ కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశమయ్యారు.

ఈ సమావేశాన్ని శ్రీమతి శాంతాబాయి శ్రీమతి సుమిత్రాదేవీలు సంయుక్తంగా ఏర్పాటు చేశారు. శ్రీమతి షాజహాన్ బేగం (ఎమ్ ఎల్. ఎ) అధ్యక్షత వహించారు. 25 మంది శ్రీ శాసన సభ్యులు తదితర ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు.

1952, 1957 జనరల్ ఎన్నికలలో అప్పుడు అంగీకారం కుదిరిన రీతిగా మహిళలకు స్థానాలు కేటాయించారని సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. ఈ పార్టీ మహిళలకు 15 శాతం స్థానాలను కేటాయించడానికి అధిష్ఠాన వర్గం అంగీకరించింది వర్గకటించిన రీతిగా సీట్లను అధిష్ఠాన వర్గం కేటాయించి గలదనే ఆశాభావాన్ని వలుపురు వక్తలు వెలిబుచ్చారు.

నియోజక వర్గాల ఎన్నిక, సీట్ల కేటాయింపులకు సంబంధించిన సమస్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలంసంజీవరెడ్డితో ఆయన ఇక్కడకు నవంబర్ 12 వ తేదీన వచ్చినప్పుడు చర్చలు జరపాలని కూడా సమావేశం నిర్ణయించింది.

ప్రాగాటూల్సు సిబ్బంది సంఘానికి గుర్తింపు

హైదరాబాదు నవంబర్ 10

ప్రాగాటూల్సు కార్పొరేషన్ సిబ్బంది సంఘాన్ని ప్రాగాటూల్సు కార్పొరేషన్ గుర్తించింది.

గుర్తింపు లేఖను మానేజింగ్ డైరక్టర్ శ్రీ ఎ ఎ ఎమ్ ఖేల్కర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డికి నిన్న జరిగిన సమావేశంలో అందజేశారు

ప్రభుత్వ పరిధిలోని కేంద్ర యూనియన్‌ను గుర్తించాలని ఏప్రిల్ నాటి అధ్యర్థించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎనర్జీకేషన్, ఇంప్లిమెంటేషన్ స్పెషల్ ఆఫీసర్ ప్రాగాటూల్సు కార్పొరేషన్ సిబ్బంది యూనియన్‌ను కార్పొరేషన్‌కు సంపూర్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘంగా గుర్తించారు

కార్పొరేషన్ సిబ్బంది సంఘాన్ని గుర్తించమని ప్రాగాటూల్సు కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఆదేశించింది

ఆ ఆదేశం మేరకు సిబ్బంది యూనియన్‌ను కార్పొరేషన్ గుర్తించింది. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కూ ట్రేడ్ యూనియన్‌ల అంతర్జాతీయ సమాఖ్యకూ ప్రాగాటూల్సు ఎంప్లాయీస్ యూనియన్ అనుబంధంగా వుంటున్నది

(ఎ ఎస్, ఎస్.)

వివేకవంతమైన పనికాదు

శ్రీ అశోక్ మెహతా వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 10

కాంగ్రెస్, పి.ఎస్.పి.లతో తెగతెంపులు చేసుకోవాలని కేరళ ముస్లింలీగ్ నిర్ణయించడం "దురదృష్ట కరమైన" విషయమని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా అన్నారు ఈ నిర్ణయంతో కేరళలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికలలో ఈ రెండు పార్టీలు నిర్వహించవలసిన పాత్ర తప్పనిసరి మైందన్నారు దేశంలో లౌకిక వ్యవస్థ ఉండవలసిన అవసరతను గుర్తించటానికి లీగ్ విరాకరించటం వివేక వంతమైన పనికాదని ఆయన అన్నారు.

—ఏ టి ఐ

గురజాల పోలీసు స్టేషన్ సిబ్బంది పెంపుదల

హైదరాబాదు నవంబరు 10

గురజాల పోలీసుస్టేషన్‌లో అదనంగా ఒక సబ్ ఇన్‌స్పెక్టరూ ఒక హెడ్ కానిస్టేబుల్ నూ ఏర్పరచవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది ఈ నిబంధనలు 6 నెలలపాటు అక్కడ అమలు చేస్తారు.

(ఎ. ఎస్. ఎస్)

మంత్రుల పర్యటన

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నవంబరు 12 వ తేదీ ఉదయం 9-30 గంటలకు బెజవాడ రోడ్డు పిర్జాదీ, నిజామాబాదు, ఆర్మూరు ఖేంపా, నిర్మల్, కదం, మేడ్చల్, ఇబ్రహీంపట్నం లలో పర్యటించి 14 వ తేదీ రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

ఆహార, వ్యవసాయ, కార్మిక, అటవీ శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నవంబరు 12 వ తేదీన ఉదయం 9 గంటలకు బైలుదేరి బోధన్ వెళ్తారు. ఎదువాత నిజామాబాదు, ఆర్మూర్, పైన్నా, నిర్మల్, కదం, మేడ్చల్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలలో పర్యటించి 14 వ తేదీ రాత్రి 9 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ఆహార, వ్యవసాయ, కార్మిక, అటవీ శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నవంబరు 16 వ తేదీ సా 4 గంటలకు బైలుదేరి వరంగల్ జిల్లా మరుపెడ వెళ్తారు. 18 వ తేదీ ఉ. 8 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ముఖ్యమంత్రి కోటగిరి పర్యటన

హైదరాబాదు, నవంబరు 10

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నవంబరు 12 వ తేదీ ఉదయం 7 గంటలకు బైలుదేరి నిజామాబాదు జిల్లా కోటగిరివెళ్ళి అదేరాత్రి రాజధానికి తిరిగి వస్తారు

కేంద్ర విద్యామంత్రి హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్, నవంబర్ 10

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి నవంబరు 13 వ తేదీ ఉదయం 9.25 గంటలకు విమానంలో హైద్రాబాదు వస్తారు. ఆయన తిరిగి 14వ తేదీ ఉదయం 10-15 గంటలకు విమానంలో బెంగుళూరుకు బైలుదేరి వెళ్తారు.

రెండు ప్రేలుడు ప్రమాదాలు : ఇద్దరి దుర్మరణం

హైదరాబాదు, నవంబర్ 10

గుంటూరు లాలాపేటకు చెందిన వస్త్రవ్యాపారి చినపల్ల వెంకయ్య, బాణాసంచా తయారు చేసే నిమిత్తం కొని పేలుడు పదార్థాలను ఇంటిలో ఒక రాత్రిపై చూరంగా నూరుతున్న సందర్భంలో పేలుడు సంభవించి అతని శరీరమంతా కాలిపోయి క్షణాల్లో ప్రాణం విడిచినట్లు తెలుస్తున్నది. 11 నంబరు పర్యాల బాయిలు ఆక్కడికి పరిగెడుతుండగా అతనికి కూడా గాయాలు తగిలినవి. వారిద్దరినీ గుంటూరు ప్రభుత్వ వసతి ఆస్పత్రిలో చేర్చారు. కాని స్వామి వెంకయ్య గాయాల మూలంగా చనిపోయాడు

తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం తాలూకా ఆడుకు గ్రామకాపురస్తుడు జలమంచి కృష్ణమూర్తి (10 సంవత్సరాలు) యీ నెల 5 వ తేదీన ప్రేలుడు ప్రమాదంలో మృతిచెందినట్లు తెలియచ్చింది ఏనోట సాయపక్క పదార్థాలను చూర్ణంచేస్తుండగా యీ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది విజయనగరం జిల్లా పత్రనారాయణగుప్త అనే వారో ఇద్దరు వ్యక్తులకు యీ ప్రమాదంలో స్వల్పంగా గాయాలు తగిలినవి, వీరిలో ఒకరిని రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చినారు.

ఆరోగ్యశాఖ కార్యాలయాలమార్పు

హైదరాబాదు నవంబరు 10

ప్రస్తుతం హైదరాబాదు అబిడ్ రోడులోని "అగ్రసేన్ మంజిల్" లోని ఎగువ ఆరోగ్యశాఖ పట్టణ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, ప్రజారోగ్యశాఖ ఇన్వెస్టిగేషన్ డివిజన్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, హైదరాబాదు దోమల్ గూడాలోని గగన మహల్ రోడు పైగల 1-2-20 వ నెంబరు ఇంటిలోనికి మార్చబడినాయి. నవంబరు 2 వ తేదీన యీ మార్పు జరిగింది

కేంద్ర ఉపమంత్రి నగర పర్యటన

హైదరాబాదు నవంబరు 10

యూనియన్ విమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ నవంబరు 10 వ తేదీ సాయంత్రం 5-45 గంటలకు కొత్తఢిల్లీనుంచి విమానంలో హైద్రాబాదుకు వస్తారు.

స్వతంత్రపార్టీ మహాసభలు

హైదరాబాదు, నవంబరు 10

అగ్రాలో నవంబరు 25, 26 తేదీలలో జరిగే స్వతంత్రపార్టీ మహాసభలకు అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగా అధ్యక్షత వహిస్తారు.

ఈ మహాసభలో పాల్గొనే ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రతినిధులు వెడతారు.

(ఎ. ఎస్. ఎస్)

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఇంఫాల్ ఆగమనం

ఇంఫాల్, నవంబర్ 9

దేశవ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి ఆగర్తలా నుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన మణిపురీ చీఫ్ కమిషనర్‌తో ఆ ప్రాంతంలో శాంతి భద్రతల గురించి సంభాషణలు ప్రారంభించారు ఏ. టి ఐ.

తోలు, తుక్కు నుంచి కాలిజోళ్ళ భాగాల తయారీ

న్యూఢిల్లీ, నవంబరు 10

కాలిజోళ్ళ ఫ్యాక్టరీలలోను, తోళ్ళు పదునుచేసే కర్మాగారాలలోను తుక్కు కిందపారవేసే ఎదను చేసిన తోలు ముక్కలు చీలికలతో తోలు అట్టలు తయారుచేయడానికి మహారాష్ట్రలోని కేంద్రీ తోలు పరిశోధన సంస్థలో ఒకవర్కిషాపును రూపొందించారు. ఈ తోలు అట్టలను కాలిజోళ్ళలో లోపలివైపున కాలి అడుగున ఉండే భాగాలను తయారు చేయడానికి ఉపయోగించవచ్చును. ఏటా సుమారు 3000 టన్నుల తోలు ముక్కల చీలికలు చెత్త కింద పారవేయడం జరుగుతోంది. పైగా సంవత్సరానికి 25 లక్షల విలువగల తోలు అట్టలు తయారు చేయవచ్చునని అంచనా వేయబడింది.

కెన్యాటా కెన్యా ప్రతినిధికాదు

కార్మికమంత్రి భావం

సెరోబి నవంబర్ 7

కెన్యా యూనియన్ తనను బలవరుచున్నదని కెన్యాటా చేసిన వ్యాఖ్యలపై స్పష్టత తెగవారు ఆగ్రహావేశాలకు లోనయినట్లు కెన్యా కార్మిక మంత్రి పేర్కొన్నారు

గతరాత్రి కెన్యాటా బ్రిటిష్ పరిపాలనాధికారుల కార్యదర్శి రెజినాల్డ్ మాడ్లింగ్‌తో సంప్రతించేందుకు ఎ.ఎస్.చేసిన విజ్ఞప్తుల చేసిన వ్యాఖ్యలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కెన్యాలోని 7 మిలియన్ల జనాభాలోను 6 మిలియను తనను బలపరుస్తున్నారని చేసిన వ్యాఖ్యలను కుదుపుఅండ్ మిన్నారు కెన్యాటా కేవలం ఒక వ్యక్తి నాయకుడు మాత్రమే నన్నారు.

కేంద్రపాలితాలకు నూతన పాలనా వ్యవస్థ

రానున్న పార్లమెంట్ సమావేశంలో ప్రభుత్వ పథకం ప్రకటన

కలకత్తా నవంబరు 10

కేంద్రపాలిత ప్రాంతాల భవిష్యత్ పాలనా వ్యవస్థను గురించి చర్చ జరపటానికి నవంబర్ 16, 17 తేదీలలో ఢిల్లీలో జరిగే సమావేశానికి రావలసినదిగా త్రిపుర, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ చీఫ్ కమిషనర్లను తాము కోరినట్లు దేశవ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

త్రిపుర మణిపూర్ పర్యటన అనంతర జరిగినట్టి శ్రీ శాస్త్రి విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ప్రస్తుత వ్యవస్థలో కొన్ని మార్పులు తీసుకురావాలని దేశవ్యవహారాల శాఖ ఆలోచిస్తున్నదని. ఎటువంటి మార్పులు అవసరమనే విషయం దర్శించాలనే ఆ సమావేశం ఉద్దేశించబడినదని ఆయన అన్నారు.

ఈ ప్రాంతాలలో ఇప్పుడున్న ప్రాంతీయ మండలులకు మరికొన్ని అధికారాలు ఇవ్వాలనే విషయాన్ని కూడా ఆ సమావేశం పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

ఈ ప్రాంతాల భవిష్యత్ పరిపాలనా వ్యవస్థను పార్లమెంటు ఎన్నికే సమావేశంలో ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన అన్నారు. (ఏ టి ఐ)

ఉపాధ్యాయుల సమస్యలు

పరిష్కారానికి శ్రీ పేటబాపయ్య, శ్రీ మరుపిళ్ల చిట్టి తోడ్పడ గలమని హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 10

విజయవాడ మునిసిపల్ టౌన్ హాలులో నిన్న సాయంత్రం జరిగిన ఉపాధ్యాయుల సమస్యల సమావేశంలో పాల్గొన్న శ్రీ పేటబాపయ్యగారు మరుపిళ్ళచిట్టి, శ్రీ పేటబాపయ్యగారలు కూడ హాజరయ్యారు. ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి కార్యదర్శి వివేదికను సమర్పించారు.

శ్రీ శంకర కృష్ణమూర్తి తన వివేదికలో సంఘ కృషిని వివరించి, ఉపాధ్యాయుల సమస్యలను తెలిపారు

శ్రీ పేటబాపయ్య, శ్రీ మరుపిళ్ళచిట్టి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను తీర్చటానికి కృషిచేయగలం మన్నారు.

దాస్ కమిషన్ పట్ల సిక్కుల వైఖరి

శ్రీ శాస్త్రి ప్రకటన

కలకత్తా నవంబర్ 10

దాస్

విజయవాడలో రవీంద్ర సాహితీ కవిసమ్మేళనం

విజయవాడ నవంబరు 10

రవీంద్ర శతజయంతి ఉత్సవాల సందర్భంలో దీపావళినాడు ఇక్కడ కవిసమ్మేళనము జరిగింది. ఆహ్వానము లేని కవులూ రచయితలూ తాపా ఏయులూ "ఆంధ్రప్రభ" సంపాదకుడు శ్రీవిశ్వంతాన వెంకటశేషయ్యగారు. ఎందరో ఆ దిశం పత్యరించారు. "కళాలంద" సంపాదకులు శ్రీ కాళ్లగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహించారు.

సమ్మేళన కార్యక్రమము శ్రీ కందుకూరి రామభద్రరావు రచించిన "రవీంద్రుడు నికిలోపాడు" అనే కావ్యపఠనతో వారంభమైంది తదుపరి శ్రీ కొమర్రాజు జయసారథి రవీంద్రుని తెలుగులోకి తమ తెలుగు అనువరణను చదివారు.

రవీంద్ర శతజయోత్సవముల ప్రత్యేకాధికారి శ్రీ అంబటి అనంతరామ సమ్మేళన కార్యక్రమములో పాల్గొంటూ తాము రచించిన "తెలుగు గీతాంజలి"లోని కొన్ని మచ్చుమలను చదివారు.

శతావధాని రవయితగా రవీంద్రుని ప్రతిభను గురించి శ్రీ పురాణం సూర్యప్రకాశరావు వారికి రచయితగా రవీంద్రుడు 14 వ్రతమను గురించి శ్రీ బెల్లంకొండ రామదాసు వివరించారు. శ్రీ కొమర్రాజు జయసారథి రవీంద్రుని "పరిష్కారం" అనే కవితనికి తమ తెలుగు అనువాదాన్ని వివరించారు తదుపరి. శ్రీ కందుకూరి రామభద్రరావు రవీంద్రుడు రచించిన "చిత్రాంగద" నాటకమునుండి అందచందములను వివరించి తమ తెలుగు చిత్రాంగదలోని కొన్ని మచ్చుమలను చదివారు.

రవీంద్రుడు కావివాడ విచ్చేసిన సందర్భమలో వారిని ఆహ్వానిస్తూ శ్రీ తిరువేంకటకవులు ఎత్తించిన శ్లోకములనూ తత్యమములనూ శ్రీ గూడూరి సమశ్రీవారు వివరించారు.

అధ్యక్షులు శ్రీ రాజగోపాలరావు రవీంద్రుని బహుముఖ వ్యక్తిత్వము ప్రవర్తనా వారి కీర్తి అచంచలార్థకమగా రాగలదని ప్రశంసించారు. శ్రీ పాటిబండ్ల ఆప్రాసాద సందర్శనమ కృతులతో కవిసమ్మేళన కార్యక్రమము తంపూర్తమైనది

మద్రాసులో ఉన్నప్పుడు

గుప్తాస్ అజంతా హోటల్

37. రాయపేట హైరోడ్. మద్రాసు-14

GUPTAS' AJANTA HOTEL

అందరికి పొదుపుగా మధ్య శాఖాహారంగా మరాం చేయంది

ఫోన్ : 84491-కి లెన్లు

KRC/GA-1

దొంగలు, క్రూరమృగాల బారినుంచి మిమ్ము మీరు రక్షించుకోండి పిక్నిక్‌లలోను. ప్రయాణాలలోను వాటాలకు ఉపయోగపడుతుంది ఇదు ఆటోమాటిక్ పాట్లు. తేలిక భయంకరమైన నిప్పు రవ్వలు అన్ని అపాయాల నుంచి కాపాడుతాయి.

ధర : నెం 777- రు 8/-,
నెం : 888 రు 10/-
50 పాట్లు ఆటోమాటిక్ రివాల్వరు
నెం 999- రు 15/-
25 పాట్లు ఉచితం. అదనంగా రు. 5/-కు 100 పాట్లు. లెదర్ కేసుకు రు 6/- పోస్టేజి రు 2/-

JAPANESE AGENCY
Ashwani House Cawasji Patel St. Bombay-1

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

కాళ్లవాపులు, వ్రణములు, కురుపులు, కాలినపుండ్లు విషగాయములు, జామ్-బక్ గొప్ప చర్మ ఆయింట్‌మెంటులో త్వరలో మానును. జామ్-బక్ చర్మంలోకి పోయి, గుణమిచ్చే పదార్థము దీనిలో జంతు క్రొవ్వులు మూలిక లేవని గ్యారంటీ చేయబడినది.

జామ్-బక్ వ్యాపారం లండరివర్డను వారుకును. వి.ఇ. పుల్‌పోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.

సోలే ఏజంట్లు జాదా అండ్ కో
88 నెం. యువ రాయల్ పేట్ మద్రాసు-3

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

శుక్రవారం 10-11-1961

100 కిలోగ్రాముల తూకంలో

నన్నుబియ్యం	70-00	83-00
ముతక బియ్యం	49-50	52-50
అక్కుబ్బు	67-25	68-00
19 నెం. బియ్యం	52-50	53-75
గోధుమ	46-00	48-00
24 నెం. బియ్యం	68-00	70-00
యం. కె. కె. బియ్యం	67-00	68-00
తుమ్మ బియ్యం	61-00	62-00
డి. వి.	66-00	67-00
కె. 12	62-00	63-00
తెల్ల తొన్నలు	37-00	40-00
దవీ	33-00	36-00
పప్పు	24-75	28-50
పసుపు	123-00	128-00
కందులు	46-00	48-15
ఎర్ర కందులు	38-00	39-00
పెసలు	39-00	41-00
మినుములు	52-00	56-35
అంకెలు	—	—
పెసగలు	43-00	47-00
ఉలవలు	29-00	30-00
బెల్లం	25-00	40-00
మిర్చి	100-00	182-00
చింతపండు	99-00	122-00
ఉలిగడ్డ	24-00	38-00
గోధుమ	60-00	66-00
ఎర్ర గోధుమ	—	—
నక్క గోధుమ	—	—
కనుమలు	45-00	46-00
నువ్వులు	95-00	102-00
ఇలాచిపలుకు కొ॥	67-00	71-00
" పాతది		
" పెద్దది	—	105-00
అముదాలు	59-00	60-00
పత్తి గింజలు	30-00	35-00
నూనె 10 కి॥ గ్రా॥	17-00	17-81
పప్పు కందిపప్పు	67-00	69-00
చిన్న కందిపప్పు	58-00	60-00
మినప పప్పు	75-00	78-00
పెసర పప్పు	57-00	58-00
పెసర పప్పు	56-00	57-00
శనిగ పప్పు	55-00	56-00
అంకె పప్పు కొ॥	39-00	41-00
ధనియాలు కొ॥	60-00	63-00

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు

సిద్దంబర్ బజార్

ఫోన్ : 5260

తేరావు బంగారం 10 గ్రాములకు	124-00
కిసాన్ మార్కు బిళ్ళ 10 గ్రా॥	124-25
వెండి 1 కిలో	205-00
" 10 గ్రా॥ కు	2-06
వసరము	05-00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి. నవంబరు 10

బులియన్	
వెండి రెడీ	200-20
వాయిదా	208-10
బంగారం రెడీ	124-50
వాయిదా	124-60
వసరన్	98-00
పత్తి రెడీ (క్వింటల్ ధర)	
బెంగాల్ దేశీ	229-00 263-00
రోలెరా	213-00 219-00
జరిల్లా	229-00 256-90
విజయాట్రోచ్	259-00 293-00
విదేశీ	
కాన్కాక్	1670-00 1900-00
మాడాక్	1350-00 1900-00
నూనె గింజలు (వాయిదా)	
ఆముదాలు (మా)	158-75
వేరు పెసగ (జ)	206-12
ఆవిశె (మా)	36-62
ప్రత్తి గింజలు (జ)	9[illegible]-50
నూనె గింజలు (రెడీ)	
వేరు పెసగ పెచ్చు	42-75
" (విశాల)	43-00
కోరమాండల్	44-00
" (కొత్తది)	44-50
ఆవిశె (పెద్దది)	40-00
" (చిన్నది)	38-00
ఆముదాలు (మద్రాసు)	32-25
" (పెద్దది)	31-00
కొబ్బరి నూనె	26-75
కర్నూలు (రెడీ)	21-00
లవంగాలు (")	351-00
మిరియాలు (")	190-00
పామరపప్పు	2425-00
[illegible] తుక్కు	455-00
పసుపు	140-00
తగరం	155-00

విజయవాడ ప్రభుత్వ కళాశాల రజతోత్సవాలు

విజయవాడ. నవంబరు 10

పాలక యస్. ఆర్. ఆర్ అండ్ వి.పి. ఆర్ వైద్యకళాశాల రజతోత్సవాలు డిసెంబరు మాసమున్ జరుగుతాయి. ఈ కళాశాల పాత విద్యార్థులూ అధ్యాపకులూ పి. కాలు వంపగోరేవారు కోశాధికారి అయిన శ్రీ నారెళ్ళ లక్ష్మీనారాయణ త్రివ్వకేటు కాంగ్రెస్ ఆఫీసురోడ్డు జయవాడ-2 కు వంపవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్యనిషేధ చట్టం క్రింద 37 మంది అరెస్టు

దావిట్ల. నవంబరు 10

పార్లి పాలాలు పాలెం అండ్రపేట, చీరాల బేతపూడి, బరుమూడు గ్రామాలపై పోలీసులు దాడిజరపి మద్యనిషేధ చట్టం క్రింద 37 మందిని అరెస్టు చేశారు. 12 గాలన్ల వాటుసారాను కూడా స్వాధీనం చేసుకున్నారు.

వీరి ముగ్గురికి, రెండు మాసాల శిక్ష విధించి. (ప్రై ప్రే)

ఆగ్నేయాసియా దేశాల ఉమ్మడి ఆర్థిక సమాజం

బర్మా మాజీమంత్రి ఉ క్వాన్సీన్ ఆశాభావం

లండన్ నవంబర్ 10

ఆగ్నేయాసియా దేశాలఉమ్మడి ఆర్థిక సమాజ స్థాపనకుగల అవకాశాలను బర్మా మాజీ మంత్రి ఉక్వాన్సీన్ పరిశీలిస్తున్నారు.

ఇండియా సీలోన్ దేశాల ప్రభుత్వాలూ ప్రతిపాదించకూడా ఈ సూచనకు అనుకూలంగా ఉన్నాయని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరులతో మాట్లాడుతూ విన్న అన్నారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్ వలేనే ఇదికూడా ఆర్థిక రాజకీయ ప్రయోజనాల కొరకే ఏర్పడుతుందని ఉక్వాన్సీన్ అభిప్రాయపడ్డారు.

బ్రిటన్‌లోని 14 రోజులపాటు పర్యటించి వచ్చిన ఈ ప్రముఖ నాయకుడు తన పర్యటనానంతరం ఈ విషయం పై వ్యాఖ్యానించడానికి సింహళం మలయా సింగపూర్‌లు వెళ్లారు ఈ సూచనకు బర్మా ప్రధానత్వం అనుకూలంగా ఉన్నదనీ, తర్వాత దీనిని అధికారికంగా చర్చిస్తారనీ అన్నారు.

ప్రపంచంలో యీ ఉమ్మడి ఆర్థిక సమాజంలో బర్మా ఇండియా, సీలోన్ పాకిస్తాన్ మలయా ఇండోనేషియా తాయ్‌లాండ్ పాకిస్తాన్ చేరితే బాగుంటుందనీ, క్రమంగా జపాన్ కూడా చేరవచ్చునని ఉక్వాన్సీన్ అన్నారు

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశం వల్ల భారత సింహళ మలయా, దేశాలకంటగా బర్మాకుకూడా నష్టం వస్తుందని వివరించారు.

నగరంలో థాయ్‌లాండ్ రాకుమారుని పర్యటన

హైదరాబాద్ నవంబరు 10

థాయ్‌లాండ్ రాకుమారుడు పేమ్‌పురా వత్ర సతీసమేతంగా హైదరాబాద్ నగరంలో రెండు రోజులు గడిపి నిన్న మద్రాసుకు వెళ్ళారు

రాకుమార దంపతులు నగరంలో వివిధ వృత్తాంతాలను సందర్శించారు పాత్రికేయులకు కలుసుకొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు. రాకుమారుని పతి నగరంలో వివిధ పాఠశాలలు పేరొందిన సంస్థలను సందర్శించారు.

రంగూన్‌లో హిందూ ముస్లిమ్ కొట్లాట

30 మందికి గాయాలు:
300 మంది అరెస్టు

రంగూన్ నవంబరు 10

స్థానిక సినిమా థియేటరు వద్ద హిందూ, మహమ్మదీయ వర్గాల మధ్య నిన్న జరగబోయిన పోటాపోటీలోనుమారు 30 మంది గాయపడ్డారు.

థియేటరులో ప్రదర్శిస్తున్న చిత్రం వల్ల ఒక వర్గం అభ్యంతరం తెలపటంతో యీ ఘర్షణ ప్రారంభమైంది.

ఈ సందర్భంలో 300 మంది పోలీసులు అరెస్టు చేశారు

రష్యాలో చైనాకు మద్దతు యిచ్చే కొత్త ముఠా

వియన్నా. నవంబరు 9

ఇటీవల కృశ్చేవ్ పార్టీ వ్యతిరేక ముఠానుగూర్చి ప్రాంతవారీ అభిమానుల ముఠానుగూర్చి తీవ్రవిమర్శల చేసిన దాన్ని బట్టి రష్యాలో చైనాకు మద్దతుయిచ్చే ముఠా ఒకటి ఉండే అవకాశాన్నిగూర్చి పరిశీలకులు తర్కిస్తున్నారు. చాలాకాలం క్రితమే వదికిపూలింగా నిర్ణయించబడిన "టిల్‌గార్" స్థానిస్తు వ్యక్తులు యిటీవల అల్బేనియా వివాదంలో చేసారు. రష్యాకు మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల్లో ఘర్షణలో మళ్ళీ వాళ్ళ ప్రభావం కొంత చూపించి ఉండవచ్చునని పరిశీలించ బడుతున్నది.

యీ చైనాముఠాకు బహుశా మాలంకోవ్ నాయకత్వం వహించవచ్చునని పరిశీలకులు అంటున్నారు 1957 నాటి వ్యతిరేక వ్యక్తిగా ఇతను గుర్తింపబడ్డవాడు కృశ్చేవ్ పేర యితని పదవులు పోయినప్పుడు పార్టీలోని యితని సానుభూతి పరులు మంగోలియాకు రాయబారిగా వెళ్ళాడు ఆక్కడి అతను చైనా వాళ్ళ ప్రభావానికి గురి అయ్యాడని సైనావాళ్ళ విధానాలపరిష్కారాన్ని దుడిందుకు పూడా అతను ప్రయత్నించాడని వార్తలు అభిప్రాయ పడుతున్నారు చైనా సమాలమధ్య కమ్యూనిస్టు నాయకత్వానికి పోటీ తగాదా మొదలవుతున్నంటి మాలంకోవ్ అలాంటి పాత్రను నిర్వహిస్తూ వచ్చాడనేందుకు పదేళ్ళ వ్యవహారాలమంత్రి బుల్గానిన్ మాస్కోలోని కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసులో మాలంకోవ్‌ని శాంతియుత సహజీవనానికొక పరమశత్రువుగా కమ్యూనిస్టు కాపిటలిస్టు దేశాలమధ్య ఎడతెగని పోరాటం ఉంటుందని పేర్కొనింపి వ్యక్తిగా వర్ణించడం మరింత బలాన్నిస్తుంది.—(ఏపీ)

నగరంలో నేడు

హిందీ కవిసమ్మేళన సభ

కేంద్రాని హైదర్ బస్తీలోని ఉపాధ్యాయుల చూడ్డు పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది హైదరాబాదు నుంచి ప్రముఖ కవి శ్రీ యస్ హరిరావు కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు.

'గాంధీజీ-యేసుక్రీస్తు'

విశాఖపట్నం, నవంబరు 10

ఆంధ్ర యూనివర్సిటీ గాంధీ తత్వపరిశోధన శాఖ ఆధ్వర్యమున. "గాంధీజీ మరియు యేసుక్రీస్తు" సిద్ధాంతములపై ఇటీవల జరిగిన సభకు యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ డా॥ వి. మహాదేవన్ యిన్‌స్టిట్యూట్ డైరెక్టరు డా॥ హెన్రీ జయసింగ్ టాలీస్టాయి రస్కిన్ యేసుక్రీస్తుబోధనలు గాంధీజీపై ఎట్లు మార్పుకలిగినవో తెలియజేశారు.

గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖాధ్యక్షులు డా॥ ఎం. వి. కృష్ణారావు గ్రామసేవా కేంద్రములు, తత్త్వప్రచారకి కేంద్రములు గాంధీ సాహిత్య ప్రచురణసంస్థలు చేయుచున్న కృషిని తెలియజేశారు

సభాధ్యక్షులు డా॥ మహాదేవన్ త్వరలోనే యూనివర్సిటీ ఆవరణలో గాంధీభవన నిర్మాణము జరుగుచున్నదనియు విద్యార్థులు ముందుకువచ్చి గాంధీ సాహిత్యము అధ్యయనము చేయుట శ్రేయస్కరమని పేర్కొనారు.

యూనివర్సిటి ప్రచారశాఖ కార్యదర్శి శ్రీ వి. పాలవెల్లి వందనసమర్పణ చేశారు.

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వజ్రోత్సవాల నిధి

ఉదారంగా విరాళాలివ్వమని ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు నవంబరు 10

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వజ్రోత్సవాలు వచ్చే డిసెంబరులో జరుగుతాయి

చెవిటి వారికి విద్యాసౌకర్యాలు

కేంద్ర ప్రభుత్వ స్కూలర్ షిప్పులు

న్యూఢిల్లీ నవంబరు 10

చెవిటివారికి ఇచ్చే బోధన ప్రభుత్వ స్కాలర్‌షిప్పుల నిమిత్తమై 1961-62వ సంవత్సరానికిగాను కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఎనభై ముగురు అభ్యర్థులను ఎంచుకున్నది వీరిలో 20 మంది అభ్యర్థులు తాత్కాలికంగా ఎంచుకోబడినారు

ఎంచుకోబడిన అభ్యర్థులకు తాత్కాలికంగా ఎంచుకోబడిన అభ్యర్థులకు కూడా సమాచారం పంపక నిమిత్తం పరిశీలన పేరు త్వరగా తెలియ పరుస్తాము.

తాత్కాలికంగా ఎంచుకోబడిన అభ్యర్థులు యీ స్కాలర్ షిప్పులు పొందదగినవారైతే చెవిటి వారమని ధృవపరచినూ చెవి. ముక్కు. గొంతు వైద్య పరీక్షలు చేయబడి మెడికల్ సర్టిఫికెట్లు దాఖలుచేసుకున్నతర్వాతనే వారు ఎంచుకోబడినట్లు పరిగణించ బడుతారు

ఎంచుకోబడిన అభ్యర్థులలో యీ క్రింది వారు కూడా ఉన్నారు. కుమారి ఆళ్లపల్లి కుమారి జె శిరమ్మ శ్రీ ఎస్. రామదాస్ శ్రీ కమలేశ్ రమూర్తి. శ్రీటి రామమూర్తి శ్రీ ఎస్ నరసింహస్ శ్రీ ఎస్. వి. ఎస్ ప్రసాద్.

తాత్కాలికంగా ఎంచుకోబడిన వారిలో యీ క్రింది వారు కూడా ఉన్నారు: శ్రీ టి. రమేశబాబు శ్రీ ఉమామహేశ్వర నాయకుడు శ్రీ ఎం కొండయ్య

పారిశ్రామిక సహకార సంఘాల స్థాపన

తగు మొత్తాలను కేటాయించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచన

హైదరాబాదు నవంబరు 10

పారిశ్రామిక సహకార సంఘాలు నూతన పరిశ్రమల్ఫ్యాక్టరీలలో అవసరమైన మొత్తాలను కేటాయించమని రాష్ట్రప్రభుత్వాలను కేంద్రప్రభుత్వం కోరింది.

పారిశ్రామిక సహకారసంఘాల స్థాపనకు తగినంత ప్రాధాన్యత ఇస్తేనే పారిశ్రామికాభివృద్ధి పథకాలు అమలుపరుచుకోగలవని పేర్కొంటూ రాష్ట్రాలకు లేఖ వ్రాసింది

సహకార పారిశ్రామిక వాడల స్థాపనకూ కొనుగోలు అమ్మకం, పరస్పరపంపిణీ సౌకర్యాలను చిన్న చిన్న పారిశ్రామికవేత్తలకు కల్పించడానికి కృషిచేయాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. (పి టి.ఐ)

కార్మిక సహకార సంఘాలకు కాల్వల నిర్మాణంపని అప్పగింత

10 శాతం బయానా యివ్వడానికి కూడా

నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు నవంబర్ 10

నాగార్జునసాగర్ ప్రాజెక్టువద్ద నిర్మిస్తున్న విద్యుచ్ఛక్తి కేంద్రానికి, ఆనకట్ట స్థంభంవద్ద నుంచి నీటినందించే 8 పెద్ద గొట్టాలు తయారుచేయడం. వాటిని అమర్చడం అంతా వచ్చే ఫిబ్రవరి నాటికి పూర్తవుతుంది అని ప్రాజెక్టు నిర్వహణ అధికారి శ్రీ ఆర్. ప్రసాద్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ గొట్టాలు తయారు చేయడానికి అవసరమైనఉక్కును సరఫరాచేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది వీటితయారికి అమర్చడానికి రు. 32 లక్షలు ఖర్చవుతుంది.

నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు యీ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ నంజీవయ్య అధ్యక్షతన సమావేశమై, ఇంతవరకు ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించారు.

విద్యుత్ శక్తి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రాజెక్టు ఆర్మీ ఇంజినీర్ శ్రీ ఆర్ ప్రసాద్ ఆర్థిక సలహాదారు శ్రీ కె. రామయ్య, డాంపీఐ ఇంజనీరు జాపర్ కార్యదర్శి శ్రీ యస్ వెంకట కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ కార్యదర్శి శ్రీ యస్ ఏ బారీ కేంద్ర ప్రభుత్వంతరపున శ్రీ ఉప్పులి శ్రీ చిత్తలి గారలు యీ సమావేశంలో పాల్గొన్నారు

ఈ సంవత్సరంలో గత అక్టోబరు మాసాంతంనాటికి ప్రాజెక్టు నిర్మాణానికైన మొత్తం రు 4,32 కోట్లు. అందులో 2 30 కోటు డాంకు, 1 23 కోట్లు కుడికాల్వకు, రు.73 లక్షలు ఎడమకాల్వకు ఖర్చయ్యాయి. ఈ సంవత్సరానికి కేటాయించిన మొత్తం ఖర్చు రు. 10 కోట్లు అని శ్రీ ప్రసాద్ చెప్పారు

వారింకా యిలాఅన్నారు:

"వచ్చేసంవత్సరంకూడా రు. 10 కోట్లు కేంద్రప్రభుత్వం ఆమోదిస్తుంది. అనే పాత పద్ధతి పై మూడవ సంవత్సర కార్యక్రమాన్ని ప్రాజెక్టు అధికారులు రూపొందిస్తున్నారు.

తృతీయ పథకంలో మొత్తం రు. 50 కోటు యీ ప్రాజెక్టు నిమిత్తం రు. 32 లక్షల వ్యయంతో, 72 టక్కులను కొనాలని కంట్రోలు బోర్డు నిశ్చయించింది. కార్మిక సహకార సంఘాలకు యిచ్చే కాంట్రాక్టు పద్ధతిలో 10 శాతం వరకు ముందుగా బయానా యిచ్చి పని నిర్వహించడానికి అవసరమైన పనిముట్లు వగైరా చేకూర్చుకొనేటందుకు తోడ్పడాలని కూడా బోర్డు వారు నిర్ణయించారు మరియు ఈ సంఘాలకు డబ్బు చెల్లింపులు వారం, వారం జరిపాలని కూడా నిర్ణయించారు

ఇలాంటి కార్మిక సంఘాలను ఎంత కాల్వల తవ్వకం పనులు నిమగ్నమవుతాయి. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ఉక్కు సిమెంటు సులభంగానే లభిస్తున్నప్పటికీ పేర్కొదుసామాగ్రి సరఫరామాత్రం యిబ్బందిగా ఉన్నదని శ్రీ ప్రసాద్ చెప్పారు.

కొలంబో ప్రణాళిక దేశాల మంత్రుల సమావేశం

కాలాంపూర్ (కొలంబో) నవంబరు 10

కొలంబో పథకరాష్ట్రాలమంత్రుల సమావేశం వచ్చేవారం ఇక్కడ జరుగుతుంది.

దక్షిణ ఆగ్నేయ ఆసియా రాష్ట్రాలలో నెరవేరుతున్న మరికొన్ని లైన సాంకేతిక రాష్ట్రాల కొరకు నిధులను యీ సమావేశంలో చర్చిస్తారు.

కార్పొరేషన్ సిబ్బందికి జీతంబకాయిలచెల్లింపుకై ఏర్పాట్లు

హైదరాబాదు నవంబరు 10

వేతన నిర్ణయక సిఫారసుల ప్రకారం పెంచిన జీతాలు పెంచుటకు ఆ సిఫార్సులను వ్యతిరేకించేయని ఉద్యోగులు అందరి జీతాల బకాయిలను చెల్లించడానికి సంపాదించిన నిధులు ఏర్పాట్లు చేస్తున్నది.

1959-60 60-61, 61-62 సంవత్సరాలకు డ్రైనేజి సిబ్బందికి కాదు మునిసిపాలిటీ సరఫరాచేయడానికి అయిన వ్యయాన్ని కూడా కార్పొరేషన్ చెల్లించడం చేసింది

మాలవ్యా శతవర్ధంతి

ముఖ్యమంత్రులకు నెహ్రూ విజ్ఞప్తి

అలహాబాద్. నవంబరు 9

డిసెంబరు 25 నుంచి 30 వరకు మదన మోహన్ మాలవ్యా శతవర్ధంతి ఉత్సవాలను జరుపటానికి ఏర్పాట్లు చేయాలని ప్రధాని నెహ్రూ. రాష్ట్రప్రభుత్వాలను, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను కోరినట్లు. మాలవ్యా శతవర్ధంతి ఉత్సవ సంఘ కార్యదర్శి శ్రీ మనిత్ వ్యాస్ అన్నారు.

ఈ సమావేశానికి నెహ్రూ అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశానికై యీ సంఘంచేసిన విజ్ఞప్తి ప్రభుత్వాలు కూడా ముఖ్యమంత్రులకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు పంపించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్
వారి సతీమణి శ్రీమతి లలితా సచార్ గార్ల
ఆధ్వర్యం క్రింద
దీపావళి 3 ఆదివారం వారు మధ్యాహ్నం 3 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ (మోజంజాహి మార్కెట్)లో జరిగే రెడ్‌క్రాస్ "మీనా బజార్"కు కుటుంబ సమేతంగాను, మిత్రులతోను వచ్చి కొంత సమయాన్నయినా ఆనందంగా గడపడానికి మంచి అవకాశం.
సర్వ మానవసేవ చేయడానికి "రెడ్ క్రాస్"కు మీ సహాయం ఎంతైనా అవసరం. ఆ రోజున ఆక్కడ మీకు ఆనందాన్నిచ్చి, ఇంటికి వెళ్ళినా మరువరాకుండా చేసేవి ప్రతి వారికి ఎన్నో ఉన్నాయి
ప్రవేశ రుసుము 4 అణాలు మాత్రమే
విద్యార్థులు స్కూలులో కొంటే సగం రేట్లు
: ఈ ప్రకటన స్థలాన్ని ఉదారంగా ఇచ్చినవారు :
ఎఫ్. రాసెక్ అండ్ కో,
ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి

నేడు, రేపు 2 రోజులు మాత్రమే
రాజశ్రీ పిక్చర్స్‌వారి
శభాష్ రాముడు
ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, కాంతారావు,
ఆర్. నాగేశ్వరరావు, దేవిక, గిరిజ, ఎం.ఎస్. రాజం
దర్శకత్వం: వి. యస్ రావు సంగీతం: మంచిపాలి.
అశోక్-హైదరాబాదు.
3 ఆటలు : 2-30, 6-00, 9-30
సోమవారం 13-11-61 నుంచి
"అభిమానం"

నేడే చూడండి! నేడే చూడండి!!
సిటిజన్ ఫిల్మ్స్‌వారి
* గంగా జమున *
(టెక్నికలర్)



రచన, నిర్మాత : దిలీప్ కుమార్
సంగీతం : నౌషాద్
దర్శకత్వం : నితిన్ బోస్
పాటలు : షకీల్ బదాయునీ
నటీనటులు : దిలీప్‌కుమార్, వైజయంతీమాల, నాసిర్‌ఖాన్, కన్హయ్యాలాల్, అన్వర్‌హుసేన్, లీలాచిట్నీస్, బేబీనాజ్, రామ్‌కుమార్, ఆశాదేవి, బేబీఅనిత, పర్వీన్ పంజ్, హెలెన్
ప్యాలెస్ * ప్యారడైజ్ * కమల్
హైదరాబాద్ సికిందరాబాద్ హైదరాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-45
సోమవారం 13-11-61 నుంచి మూడు థియేటర్లలో 3-15కు మ్యాట్నీ గలదు.
ఎడ్వాన్సుబుకింగ్ పగలు 10-00 మొదలు 1-00 వరకు.
తిరిగి మూడూ ఆటల సమయాలలోను గలదు.
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ పిక్చర్స్ 153 రాష్ట్రపతిరోడ్. సికిందరాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!!
ఉత్తమ వినోదాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలను పొందుచున్నది.....
కమల్ బ్రదర్స్ వారి అనుమానం తెలుగు
1960 సంవత్సరంలో రాష్ట్రపతి బహుమతి నందుకున్న చిత్రం
నటీనటులు: పద్మిని, శివాజీగణేశన్, ఎమ్ ఎన్. రాజం
దర్శకత్వం: కృష్ణన్ పాంజు
సంభాషణలు, పాటలు: అని సెట్టి
స్టూడియో: ఏ.వి.ఎమ్.
ప్రభాత్-హైదరాబాద్ చిత్ర-సికిందరాబాద్
ప్రతి రోజు 3 ఆటలు: 2-45, 6-16 9-30
లక్ష్మీ-వరంగల్ * తిరుమల్-తిరుపతి * హనుమాన్-మహబూబ్‌నగర్ * రాజరాజేశ్వర్-నిర్మల్
: కర్ణాటక ఫిల్మ్ లిమిటెడ్, సికిందరాబాద్ వారి పంపిణీ :

ఆదివారం 12-11-61 ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కి॥ పై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 సుగమ సంగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మార్కెట్టూన్స్ 8-35 సుగమ సంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 "ఎచ్చోంకిలియే" 9-30 రేడియో సంగీత సమ్మేళనము (డ్రామా నుండి రిలే)

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-45 విరామసంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక సుగమ్ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 దక్షిణాంధ్ర యుగళ నాటిక 3-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 "నగరవాణి" 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ శ్రోతలకు 7-30 మీరాబాయ్ నాటిక: (హిందీ) 7-55 విరామ సంగీతం 8-00 హైదరాబాదు బి వరకు 8-50 హైదరాబాదు బి వరకు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హిందూసాని సంగీత కచేరీ (పద్మాసు నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

40 02 మీ (6120 కిలో పై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తదుపరి)

8 00 హైదరాబాదు ఎ వరకు 8-30 సుప్రభాత్